నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం
శ్రీ సత్యసాయి
శనివారం, 28 ఫిబ్రవరి 2026
పేజీలు 13







మన పల్లె.. మన నీరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కొత్తచెరువు మండలంలో ఫీడర్ ఛానల్ ఉపాధి హామీ పనుల పరిశీలన.. నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ శ్యాంప్రసాద్ సూచించారు.

04

# మన పల్లె.. మన నీరు

**ఛానల్ ఉపాధి హామీ పనుల పరిశీలన.. నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి**

**జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్**

శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : కొత్త చెరువు మండలం కొడపగానిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని వేములేటిపల్లి ఆవాసంలో జరుగుతున్న ఫీడర్ ఛానల్ ఉపాధి హామీ పనులను జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ పనికి అంచనా విలువ రూ. 5.35 లక్షలు కాగా, మొత్తం 1964 పనిదినాలు కలవు. ఈ సందర్భంగా కలెక్టర్ కూలీల తో మాట్లాడి నీటి సంరక్షణ పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.గ్రామంలో పనికి హాజరు కాకుండా జాబ్ కార్డు ఉన్న కూలీలను ఎక్కువ సంఖ్యలో పనికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోజుకు రూ.307 వేతనం వచ్చేలా సమర్థవంతంగా పనిచేయాలని, అలాగే పెరిగిన 100 నుండి 150 పనిదినాలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రతి కూలీ కనీసం రెండు లీట ర్లకు పైగా తాగునీరు వెంట తెచ్చుకోవాలని ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా సూచించారు.ఫీడర్ ఛానల్ ప్రారం భం ముగింపు ప్రాంతాలపై జలవన రుల శాఖ ఇంజనీర్‌ను అడిగి తెలుసుకు



## అభివృద్ధిలో తాడిపత్రి మున్సిపాలిటీ భేష్

- మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డిని అభినందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- మంత్రి నారా లోకేష్, ఇతర మంత్రుల దృష్టికి అభివృద్ధి పనులు వివరించిన జెసి ప్రభాకర్ రెడ్డి

08

## 36వ ప్యాకేజీ పనులు వెంటనే చేపట్టండి..

**అసెంబ్లీలో ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి**



అసెంబ్లీ లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం, మేజర్ న్యూస్: హంద్రీనీవా పథకంలో అంతర్భాగమైన 36వ ప్యాకేజీ పనులను వెంటనే చేపట్టాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీలో శుక్రవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో వెనుకబడ్డ ప్రాంతాల్లో జలవనరుల పెంపునకు ప్రభుత్వం విశేష కృషి చేస్తోందన్నారు. వెనుకబడి ప్రాంతాలైన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాజెక్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. రాయలసీమలో హంద్రీనీవా ప్రధాన కాలువ విస్తరణ పనులు చేపట్టడంతో సామర్థ్యం 3,850 క్యూసెక్కులకు పెరిగింద న్నారు. దాంతో అనుబం ధంగా ఉన్న పంట కాలువలపై రైతుల్లో కొత్త ఆశలు చిగురిం చాయన్నారు. ముఖ్యంగా 36వ ప్యాకేజీ కింద ఉరవకొండ, కళ్యాణదుర్గం, రాయదుర్గం మూడు నియోజకవర్గాల పరిధిలో సుమారు 1,08,395 ఎకరాలు సాగులోకి వస్తుందన్నారు. 36 సి కింద రాయదుర్గం నియోజకవర్గ పరిధిలో రూ.267కోట్లతో ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ ప్యాకేజీ పూర్తి చేయడం వల్ల లక్ష ఎకరాలు సాగులోకి వస్తుంది కాబట్టి రైతుల ఆశలకు అనుగుణంగా వెంటనే పనులు చేపట్టాలని కోరారు.



## కనకదుర్గ దేవి మాతను దర్శించుకున్న ఎమ్మెల్యే

**నియోజకవర్గ ప్రజలపై దేవి మాత ఆశీస్సులు ఉండాలని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే**

కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : విజయవాడ కనకదుర్గ దేవి మాతను ఎమ్మెల్యే సురేంద్రబాబు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ అత్యంత శక్తి, మహిమ లగల కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని దేవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజక వర్గ ప్రజలు సుఖ సంతోషాలతో అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కును తీర్చుకున్నట్లు ఎమ్మెల్యే సురేంద్ర బాబు పేర్కొన్నారు. రాష్ట్రంతో పాటు కళ్యాణదుర్గం నియోజక వర్గం మరింత అభివృద్ధి

8

**చెత్త నుంచి సమస్యలు తీర్చడానికై రాత్రిపూట పనులు**

**కాలువల్లో మురికి నీరు నిలవకుండా పూడికతీత !**

**ప్లాస్టిక్ నివారణకై దుకాణాలపై ఆకస్మికంగా దాడులు, జరిమానా విధింపు**

**మునిసిపల్ ఆదాయానికై ప్రైవేట్ ప్రాపర్టీ టాక్స్ వసూల్**




# మున్సిపాలిటీ అభివృద్ధికై కమిషనర్ అడుగులు..



**సమస్య ఎక్కడైనా ఉన్నదని తెలిస్తే వెంటనే పరిష్కారం**

**మున్సిపాలిటీని అభివృద్ధి చేయడమే లక్ష్యం : కమీషనర్ లక్ష్మీదేవి**

గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్



మున్సిపాలిటీలో గత కొన్ని నెలల కిందట ఎక్కడి సమస్యలు అక్కడే నెలకొన్నాయి. కాలనీలలో సమస్యలు ఉన్నాయని వాటిని తీర్చండి మహాప్రభు అని గతంలో అధికారులను వేడుకున్నా తీర్చని సమస్యలు ఎన్నో. కానీ కొత్తగా మున్సిపల్ కమిషనర్ గా లక్ష్మీదేవి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఎన్నో అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయి. కాలనీలలో మురికి నీరు, చెత్త సమస్యలు వెనువంటనే తీరుతున్నాయి.

02



## నేడు శ్రీవారి కల్యాణం

కదిరి, మేజర్ న్యూస్: కదిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా పాల్గొన శుద్ధ ఏకాదశి రోజు (శనివారం) రాత్రి శ్రీవారి కల్యాణోత్సవం నిర్వహిస్తారు. ఉత్సవానికి ఉభయ దారులుగా నామ రామచంద్రయ్య శెట్టి వారి కుటుంబ సభ్యులు వ్యవహరిస్తారు. స్వామివారి కల్యాణోత్సవం సందర్భం గా ప్రభుత్వం తరఫున టీటీడీ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి సవితమ్మ స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించనున్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాలలో అత్యంత ముఖ్యమైన ఉత్సవాలలో స్వామివారి కల్యాణోత్సవం. స్వామివారి కళ్యాణం భక్తులు దగ్గరుండి వీక్షించడానికి వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యం లో ఇప్పటికే కళ్యాణోత్సవానికి సంబంధించి ఏర్పాట్లు భారీ ఎత్తున చేపట్టడం జరిగింది. నేడు జరిగే స్వామివారి కళ్యాణం తిరువీధులు,ఆలయ పరిసరాలు భక్తులతో నిండిపోనున్నాయి.

## వ్యక్తిపై విచక్షణారహితంగా దాడి



అనంతపురం, మేజర్ న్యూస్ : నగరం లోని బళ్లారి బైపాస్ కు సమీపంలో ఉన్న రాజహంస అపార్ట్మెంట్స్ లో పనిచేస్తున్న జయరాం అనే వ్యక్తిపై అపార్ట్మెంట్ లోని శ్రీనివాసులు రెడ్డి అనే వ్యక్తి తన అనుచరులతో కలిసి విచక్ష ణారహితంగా దాడి చేసి గాయపరిచిన ఘటన శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. ఏకంగా అతనిపై విచక్షణను కోల్పోయి ఇష్టమొచ్చినట్లుగా కొట్టి అతనిని తీవ్ర గాయాలపాలు చేశారు. నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో శ్రీనివాస రెడ్డి ఇంటి వద్ద నుంచి నీటిని ప్రవహించడం ద్వారా పనులు ఆగిపోయే ప్రమాదం ఉందని సూపర్వైజర్ గా పని చేస్తున్న జయరాం తెలియజేశాడు. దీంతో ఒక్కసారిగా తన అనుచరులతో కలిసి విచక్షణ రహితంగా దాడి చేసి గాయపరిచినట్లుగా బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. తీవ్రంగా గాయపడిన అతనిని హుటా హుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలిం చారు. అతనికి తీవ్రమైన గాయాలైనట్లుగా వైద్యులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గోపాలకృష్ణ స్వామి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ధర్మతేజ



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : మండల పరిధిలో మల్లిపల్లి గ్రామస్థుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సూచనలతో శ్రీ గోపలకృష్ణ స్వామి దేవాలయం ప్రారంభం గోపలకృష్ణుడి విగ్రహ ప్రతిష్టలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ అనంతరం గ్రామస్థులు ధర్మతేజ ని ఘనంగా సన్మానించారు.

## వడదెబ్బ నివారణ పై అవగాహన ర్యాలీ



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం ఉద్దేహాల్ ఆర్ డి టీ కాలనీలో వడదెబ్బ నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు పైన ప్రజలకు అవగాహన ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. 65సంవత్సరాల పైబడిన వారు, గర్భవతులు పాలిచ్చే తల్లులు, పిల్లలు ఎండలో తిరగకుండా పొలం పనులు మరియు ప్రయాణం పది గంటలలోపు చేసుకుని ఇంటిలో విశ్రాంతి తీసుకుని ఎక్కువగా నీళ్లు ఓ ఆర్ ఎస్ ద్రావణం కొబ్బరి నీళ్లు తీసుకుని వదులుగా ఉండే దుస్తులు ధరించాలని తెలియజేశారు. ఎండలో వెళ్లేప్పుడు రుమాలు కట్టుకొని టోపీలు వాడాలని చూచించటం జరిగింది. ఈ ర్యాలీ కార్యక్రమంలో అటెండ్ ఆరోగ్య కార్యకర్త గోవర్ధన్, ఆశ కార్యకర్తలు ఈరమ్మ, లక్ష్మి, హరిత లక్ష్మి, ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రక్కనే పేడ దిబ్బలు.. రావంటే రావా జబ్బులు!



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం దర్గా, హోన్నూర్ గ్రామపంచాయతీ పరిధి లోని కొత్తపల్లి గ్రామంలోరోడ్డు ప్రక్కనే పేడదిబ్బల వేయడంతో పలువురు రోగాలకు గురవుతున్నారు. సింగల్ రోడ్ లోనే పేడ దిబ్బలు రోడ్డుకు రెండు వైపుల వేయడంతో రాత్రిపూట మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పేడ దిబ్బలు స్కూల్ పక్కనే ఉండడంతో విద్యార్థులు దుర్వాసనకు గురవుతున్నారు. ఇంటిలో ఉన్న చెత్త చెదర పేడ, పశువుల గంజు వేయడంతో దుర్వాసన కంపు కొడుతుంది. పంచాయతీ కార్యదర్శి ఈ మారుమూల గ్రామం వైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో ఇష్టానుసారంగా చెత్తాచెదారం పారవేస్తున్నారు. దీంతో చుట్టుపక్కల ఇళ్లలో నివసిస్తున్న వారు అనారోగ్యం పాలవుతున్నారు. ఈ గ్రామంలో ఇళ్ల ప్రక్కనే, రోడ్డు ప్రక్కన రాత్రిపూట మహిళలు మరుగుదొడ్లకు వెళ్లి అక్కడే లెట్రిన్ చేయడంతో దుర్వాసనతో వెదజల్లుతున్నది. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ముస్లింలకు విందు

బొమ్మనహల్, మేజర్ న్యూస్ : బొమ్మనహల్ మండలం దర్గా, హోన్నూరు గ్రా మంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు శుక్రవారం చల పతి కుమారుడు మిరియాల బాబు విందు ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులు నెల రోజుల పాటు మసీదులో నమాజ్ చదవడంతో వారు ఒక పొద్దు ఉండడం వల్ల తాను విందు ఏర్పాటు చేశానన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు శర్మాస్ వలి, మహబూబ్ సాబ్, నబి సాబ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికై కమిషనర్ అడుగులు..

▸▸ మొదటి పేజీ తరువాయి

**ప్రజలు నిద్రలో.. కార్మికులు పనుల్లో :**

మురికి కాలువలలో మురికినీరు సాఫీగా ముందుకు సాగాలంటే ఆ కాలువలలో ఎలాంటి అడ్డు ఉండకూడదు. పట్టణంలోని గుత్తి రోడ్డు, కసాపురం రోడ్డు వివిధ ఏరియాలలో ఉన్నటువంటి దాదాపు కొన్ని కిలోమీటర్ల దూరం గల మురికి కాలువలలో రెండు అడుగుల లోతు మట్టిని తీసి పూడిక తీత పనులు చేపట్టారు. కాలువల్లో తీసినటువంటి మట్టిని రెండో రోజుల్లోనే ట్రాక్టర్ల ద్వారా సిబ్బందికి ఆదేశాలు జారీ చేసి ఆ మట్టిని వేరే చోటుకు తరలిస్తున్నారు. దాంతో మురికి నీరు సాఫీగా ముందుకెళ్తున్నాయని కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో చెత్త నుంచి ఎటువంటి సమస్యలు ఉండకూడదు అని మున్సిపల్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేసి రాత్రిపూట చెత్తను శుభ్రం చేసి చెత్త కుప్పలను ట్రాక్టర్లలో తరలిస్తున్నారు. దాంతో ఉదయానికల్లా వార్డులలో చెత్తకుప్పలు కనిపించటం తగ్గిపోయాయి. అంతేకాకుండా ప్రతిరోజు ఉదయం సిబ్బంది చేస్తున్న పనులను పరిశీలించి దగ్గరుండి పనులు చేయిస్తున్నారు. ఎక్కడైనా చెత్త ద్వారా

**సమస్య ఉందని తెలిస్తే వెంటనే పరిష్కారం**

**లక్ష్మీదేవి,**
**గుంతకల్ మున్సిపల్ కమిషనర్ :**
ప్రజలు చెత్త నుంచి ఎటువంటి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో సిబ్బందితో రాత్రిపూట పనులు చేయిస్తున్నాం. కాలువల్లో పూడిక తీయడంతో మురికి నీరు సాఫీగా వెళ్తున్నాయి. ప్లాస్టిక్ నివారణకై దుకాణాలను తనిఖీలు చేసి జరిమా నా విధిస్తున్నాం. ఏదైనా సమస్య ఉందని తెలిస్తే వెంటనే పరిష్కరిస్తున్నా.



సమస్యలున్నాయని తెలిసిన వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. దాంతోపాటుగా సంబంధిత మున్సిపల్ అధికారులతో కలిసి ప్రైవేట్ ప్రాపర్టీ టాక్స్ ను వసూలు చేస్తున్నారు. మార్చి నెల చివరి కల్లా ఇచ్చిన టార్గెట్ ప్రకారం ప్రాపర్టీ టాక్స్ ను పూర్తిగా వసూలు చేస్తామని హామీ ఇస్తున్నారు. దాంతోపాటుగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ రైడ్స్ లో భాగంగా పారిశుద్ధ్య విభాగా అధికారులతో కలిసి పట్టణంలోని వివిధ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీలు చేసి సింగల్ యూస్ ప్లాస్టిక్ ను వాడుతున్న దుకాణా యజమానులకు జరిమానా విధిస్తున్నారు. సీజ్ చేసినటువంటి ప్లాస్టిక్ మొత్తాన్ని ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డులకు తరలిస్తున్నారు. ప్లాస్టిక్ వాడడం వల్ల కలిగే నష్టాల గురించి. దుకాణదారులకు అవగాహన కల్పిస్తున్నారు.

### అనంతపురంలో ఇన్‌స్టాగ్రామ్ వేదికగా

# గంజాయి దందా?

**పోలీసులకు సవాల్‌గా మారిన ఫయాజ్??**

**ఇన్‌స్టాగ్రామ్‌లో గంజాయి వ్యాపారం? అనంతపురంలో ఫయాజ్ దందాపై,, ప్రత్యేక నిఘా??**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** మొబైల్ టవర్ ట్రేసింగ్‌కు దూరంగా ఉండేందుకు సోషల్ మీడియా వేదికగా లావాదేవీలుడ విద్యార్థులపై ప్రభావం ఉందా? అన్న కోణంలో దర్యాప్తు అనంతపురం నగరంలో గంజాయి విక్రయాలు కొత్త మలుపు తిరిగినట్లు సమాచారం. గత కొన్ని నెలలుగా "ఫయాజ్" అనే వ్యక్తి ఇన్‌స్టాగ్రామ్ వేదికగా గంజాయి లావాదేవీలు నిర్వహిస్తున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మొబైల్ ఫోన్ కాల్స్‌కి బదులుగా సోషల్ మీడియా ద్వారా మాత్రమే సంప్రదింపులు జరుపుతున్నాడనే సమాచారం స్థానికంగా చర్చనీయాంశమైంది. పోలీసుల టవర్ లోకేషన్ ట్రేసింగ్‌కు చిక్కకుండా ఉండేందుకు కాల్స్ చేయకుండా, ఇన్‌స్టాగ్రామ్ చాట్స్ ద్వారానే ఆర్డర్లు తీసుకుంటున్నాడని ప్రచారం. ఇటీవల టీవీ టవర్ పరిసర ప్రాంతంలో గంజాయి విక్రయాలపై దాడులు నిర్వహించినప్పుడు, పట్టుబడిన కొందరి ద్వారా "ఫయాజ్" పేరు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. అయితే ప్రత్యక్ష ఆధారాలు లభించకపోవడంతో అతను తప్పించుకుంటున్నాడని తెలుస్తోంది.

**విద్యార్థులే లక్ష్యమా? :**

ఇన్‌స్టాగ్రామ్ ద్వారా యువతను, ముఖ్యంగా విద్యార్థులను టార్గెట్ చేస్తున్నాడనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చిన్న మొత్తాల్లో గంజాయి సరఫరా చేస్తూ యువతను అలవాటుకు గురిచేస్తున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది తల్లిదండ్రుల్లో ఆందోళన కలిగిస్తోంది.

అనంతపురం పోలీసులు సైబర్ ట్రాకింగ్ ద్వారా సోషల్ మీడియా కార్యకలాపాలపై దృష్టి సారించినట్లు సమాచారం. గంజాయి సరఫరా నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు ప్రత్యేక బృందాలు పని చేస్తున్నాయి. సోషల్ మీడియా వేదికగా జరిగే అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

**ప్రజలకు విజ్ఞప్తి!! :** సందేహాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని అధికారులు సూచిస్తున్నారు. యువత భవిష్యత్తును కాపాడేందుకు తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నారు.

## కలగళ్లలో కాశీ విశ్వనాథ స్వామి గోపురం ప్రతిష్ట..

**కాశీ విశ్వనాథ స్వామి పరుస సందర్భముగా కబడ్డీ, ఇరుసు పందాలు ..**



కూడేరు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కలగళ్ల గ్రామం నందు శ్రీ కాశీ విశ్వనాథ స్వామి గాలిగోపురం ప్రతిష్ట సందర్భంగా కలగళ్ల గ్రామం నందు స్వామివారికి విశేష పూజలు అభిషేకాలు భక్తులు మృక్కులు తీర్చడం జరిగి నది. ఈ సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, పయ్యావుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో గ్రామంలో కబడ్డీ పోటీలు, అలాగే ఇరుసుల పందెములు పోటీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పోటీలలో పాల్గొన్న వారికి మొదటి బహుమతి 10000 , రెండవ బహుమతి 5000 , మూడవ బహుమతి 3000 రూపాయలు చొప్పున సి ఐ రాజు చేతులు మీదుగా గెలుపొందిన వారికి నగదు బహుమతులు అందజేశారు. కబడ్డీ పోటీలో ప్రథమ బహుమతిగా కలగళ్ల గ్రామ యువకులు గెలవగా రెండవ బహుమతి కూడేరు గ్రామ యువకులు గెలవడం జరిగింది. మూడవ బహుమతి కల్లూరు గ్రామ యువకులు కబడ్డీ పోటీలు గెలుచుకోవడం జరిగింది. అలాగే ఇరుసు పందెములు ఎత్తుటలో పి నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన యువకుడు మొదటి బహుమతి ఐదువేల రూపాయలు నగదు పోటీలో గెలుపొందారు, రెండవ బహుమతి తోపుదుర్తి గ్రామం. మూడో బహుమతి అరవకూరు గ్రామం యువకులు ఇరుసు పందెంలలో నగదు గెలుచుకోవడం జరిగింది. కాశీ విశ్వనాథ స్వామి పరుస సందర్భముగా సిఐ రాజు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున స్వామివారి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలి : ఏపీటీఎఫ్ డిమాండ్




ఉరవకొండ, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా ఉద్యోగ, ఉపాధ్యాయ సమ స్యల పరిష్కారంలో నిర్లక్ష్య వైఖరి ప్రదర్శి స్తోందని, ఇప్పటికైనా తమ పెండింగ్ సమస్యలను పరిష్కరించేం దుకు చొరవ చూపాలని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి బిసి ఓబన్న డిమాండ్ చేశారు. రాష్ట్ర శాఖ పిలుపుమేరకు స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏపీటీఎఫ్ ప్రతినిధులు ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. సంబంధిత వినతి పత్రాన్ని తహసిల్దార్ భోగన్న గౌడ్ కు అందజేశారు. జిల్లా కార్యదర్శి బిసి ఓబన్న మాట్లా డుతూ.. 2003 జూలై నెల నుంచి రావలసిన పి ఆర్ సి, ఇంతవరకు కమిషన్ ఏర్పాటు చేయలేదని గుర్తు చేశారు. 30 శా తం ఐఆర్ వెంటనే ప్రకటించాలని కోరారు. సి.పి.ఎస్ రద్దు చేయాలని, 20 03 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పించను విధానం వర్తింపచేయాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్, కెజిబివి ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ (ఎం.టి.ఎస్) వర్తింప చేయాల ని, టెట్ ను రద్దు చేయాలని తెలిపారు. 2022 నుంచి పెండింగ్లో ఉన్న సరెండ ర్ లీవ్ బిల్స్ తక్షణమే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కౌన్సిలర్ ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ.. ప్రభుత్వం సమస్యల పట్ల స్పందించకుంటే దశల వారి పోరాటాలకు కార్యాచరణ సిద్ధం చేసుకుం టామ ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ, విడపనకల్లు, వజ్రక రూర్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ లోకేష్, టి.వేణుగోపాల్, వై భువనే శ్వర చౌదరి, బి నజీర్ అహ్మద్, సాకే మునిస్వామి, జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు బి నారాయణస్వామి, కెటి రంగ ప్రసాద్, జిల్లా కౌన్సిల్ సభ్యులు బి.చంద్రశే ఖర్, బి.మల్లేష్, ఎ రాజేష్, ఎ.కృష్ణ, ఎ.నాగిరెడ్డి, కె.నగేష్, డి.పాండురంగ, వెంకటస్వామి, బండారు చంద్రశేఖర్, బి.సుభాషిని, బి.సురేష్, సీనియర్ నాయకులు మహేశ్వరప్ప, పంపాపతి, నాగరాజు, వనూర్‌స్వామి పాల్గొన్నారు.





# మద్యం మత్తులో వ్యక్తి వీరంగం

## నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఓపీలో వీరంగం సృష్టించిన మందుబాబు

### ఓపిలోని కౌంటర్ పగలగొట్టిన మందుబాబు

అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గురువారం అర్ధరాత్రి మందుబాబు వీరంగం సృష్టించాడు. మద్యం మత్తులో తూలుతున్న సదరు వ్యక్తి ఏకంగా ప్రభుత్వ సర్వజను ఆసుపత్రి ప్రాంగణంలోని ఓ పి కౌంటర్ లోని ప్రత్యేక కౌంటర్ లో సిబ్బందితో వాగ్వివాదం చేశాడు. తనకు అర్జెంటుగా ఓపి అందించాలని ఘర్షణ పడ్డాడు. కౌంటర్ వద్ద అప్పటికే అడ్మిషన్ కోసం వేచి ఉన్న వారితోను ఘర్షణకు దిగాడు. ఎంత చెప్పినా వినకుండా ఇష్టమొచ్చినట్లుగా దుర్భాషలాడుతూ ఆసుపత్రిలో వీరంగం సృష్టించాడు. నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ప్రాంగణం మందుబాబులకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. ఇక్కడి సెక్యూరిటీ సిబ్బంది అమాయకులైన వారిపట్ల దురుసుగా ప్రవర్తిస్తూ వారిపై దాడులకు పాల్పడడం వంటి దౌర్భాగ్య పనులను చేసుకుంటూ అవసరం లేకపోయినా ఇక్కడి అధికారులకు ప్రోటోకాల్ అందించుకుంటూ పబ్బం గడుపుతున్నారే తప్ప ఆసుపత్రిలో జరుగుతున్న ఘర్షణలను ఆపడం దొంగతనాలతో ఇబ్బందులు పడుతున్న ఉద్యోగుల ద్విచక్ర వాహనాలు సొమ్ము పోయిన పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు. అమాయకులైన వారి పట్ల దురుసుగా ప్రవర్తించడమే కాకుండా వారిపై దాడులకు పాల్పడి కనీసం దాడి చేసే అర్హత కూడా వారికి లేదనే ఇంగిత జ్ఞానం కూడా మరిచిపోయి అమాయకులైన వారిపై దాడులు చేస్తున్నారు. అంతేకాకుండా ఇక్కడి ఉన్నతాధికారిణికి రోగులు వస్తున్న పట్టించుకోకుండా ఆమెకు జెడ్ ప్లస్ కేటగిరి సెక్యూరిటీని అందిస్తూ లేని వ్యవహారానికి తెర లేపుతున్నారు. ఇటీవల కాలంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మందుబాబులు వీరంగం సృష్టిస్తున్న ఇక్కడి సిబ్బంది చీకటి పడితే తమ కార్యాలయంలో సేదతీరుతున్నారు తప్ప దొంగతనాలు జరుగుతున్న పట్టించుకునే పాపను పోవడం లేదు. సామాన్యమైన వారిపై జులం చూపిస్తూ వారిపట్ల దౌర్భాగ్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు. ఇక్కడి సిబ్బంది తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బ్రతికే పరిస్థితి నెలకొని ఉందని ఇలాంటి దౌర్భాగ్యంగా విధులు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి



గుత్తి, మేజర్ న్యూస్ : మండలం లోని కొత్తపేట గ్రామ శివారులో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో రంగస్వామి (26) పవన్(24) యువకులు మృతి చెందారు. మండల పరిధిలోని ఇసురాళ్లపల్లి గ్రామానికి చేందిన రంగస్వామి పపన్ ఇద్దరు గుత్తి పట్టణంలో జరుగుతున్న బింధువులు వివాహం చూసుకొని తిరిగి స్వగ్రామానికి ద్విచక్రవాహనంపై వెళుతున్న సమయంలో తాడిపత్రి నుండి గుత్తి వైపు వెళ్తున్న బోలోర వాహనం ఢీ కొనడంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు చెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలంకు చేరుకొని ప్రమాదాన్ని పరిశీలించారు. అనంతరం ప్రమాదానికి గురైనా వాహనాన్ని అదుపులోకి తీసుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గుత్తి ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామన్నారు. ఈ విషయం తెలుసుకున్న గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి, పామిడి ఇంచార్జీ గుమ్మనూరు ఈశ్వర్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి మృతుల కుటుంబాలను పరామర్శించారు. అధైర్య పడకండి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, మార్కెట్ యార్డు చైర్మన్ సూర్యప్రతాప్, కిట్ట యాధవ్, ఆదినారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ జానికి రాముడు, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పులు లేని ఓటరు జాబితాకు చర్యలు

### ఈఆర్ఓ టి పద్మావతి

### రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం

ఉరవకొండ, మేజర్ న్యూస్ : నియోజకవర్గ వ్యాప్తంగా తమ దృష్టికి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి, తప్పులు లేని ఓటరు జాబితా తయారీకి చర్యలు తీసుకుంటామని ఉరవకొండ ఓటరు నమోదు అధికారి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ టి పద్మావతి తెలిపారు. ఉరవకొండ తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఈఆర్ఓ టి పద్మావతి పలు రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా నందు మార్పులు, చేర్పులతో పాటు తొలగింపుల్లో పారదర్శకత పాటిస్తామని రాజకీయ పార్టీ నాయకులకు తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పురోగతిపై బిజెపి నాయకులు ప్రశ్నించగా, 53 శాతం వరకు పూర్తయినట్లు ఓటరు నమోదు అధికారి తెలిపారు. తెదేపా, బిజెపి, జనసేన నాయకులు మాట్లాడుతూ



జాబితాలో ఒకటి కన్నా ఎక్కువ చోట్ల నమోదైన ఓట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈవీఎంల స్థానంలో బ్యాలెట్ పద్ధతిని కొనసాగించాలని ఈఆర్ఓకు తెలిపారు. సిపిఎం నాయకులు మాట్లాడుతూ కొత్తగా పెళ్లయిన వారు ఓటును నమోదు దరఖాస్తులను ఆమోదించుటకు వివాహ ధ్రువీకరణ పత్రం కాకుండా పెళ్లి ఆహ్వాన పత్రికకు అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ తహసిల్దార్ భోగన్న గౌడ్, వజ్రకరూర్, బెలుగుప్ప తహసిల్దార్ లు నరేష్ కుమార్, అనిల్ కుమార్, ఎన్నికల ఉప తహసిల్దార్ వరప్రసాద్, విడపనకల్ ఆర్ ఐ పోతన్న, సీనియర్ నాయకులు అశ్వర్థ, పలు రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బ్రెయిన్ స్ట్రోక్‌తో సామాజిక కార్యకర్త మృతి



గుత్తి, మేజర్ న్యూస్ : మండలంలోని అబ్బే దొడ్డి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త కాశి రావు బ్రెయిన్ స్ట్రోక్ తో శుక్రవారం మృతి చెందారు. గ్రామానికి చెందిన కాశి రావు గురువారం తమ పోలం వద్ద పని చేసుకుంటూ కుప్పకూలి పడిపోవడంతో బింధువులు అనంతపురం ఆసుపత్రికి తరలిం చారు. చికిత్స పోందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు గత కొద్ది కాలంగా ఎమ్మార్పీఎస్ జ్ఞాన విజ్ఞాన వేదిక గుత్తి కోట సంరక్షణ సమితి ద్వారా విశేషా సేవలు అందించారు. సామాజిక సేవా రంగం నుంచి మంచి వ్యక్తి కొల్పోయామని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ ప్రసా ద్ దహన సంస్కారాల కోసం రూ.10వేలు కుటుంబం సభ్యులకు అందజేసి పరామర్శించి అధైర పడకండి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో గుత్తి కోట గైడ్ రమేష్, శివ రాముడు ఉన్నారు.

## రెవెన్యూ భూముల సమస్యలపై సమీక్ష సమావేశం



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలము దర్గా హొన్నూరు గ్రామంలో కల్యాణ దుర్గం ఆర్డీవో వసంత బాబు, బొమ్మనహాల్ మండల తహసిల్దార్ సి మునివేలు, దర్గా హొన్నూరు మాజీ సర్పంచ్ వై కేశప్ప, విఆర్ఓ రామన్న, సచివాలయంలో గ్రామ రెవిన్యూ ల్యాండ్ సమస్యల గురించి సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వివిఎల్ రామాంజినేయులు, తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, హెచ్, ఆనంద, వి నాగరాజు మహమ్మద్ రఫీ, లష్కర్ నరసింహులు, రెవిన్యూ సిబ్బంది సచివాలయ సిబ్బంది రైతులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై కూడేరులో సమీక్ష సమావేశం.

### డ్వామా పిడి సలీం భాష..



కూడేరు మేజర్ న్యూస్ :- కూడేరు మండల పరిధిలోని మండల వ్యాప్తంగా జరుగుతున్న ఉపాధి హామీ పనులపై,,పిడి సలీం భాష అధికారులతో సమీక్ష సమావేశం శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. సమీక్షలో భాగంగా ఇన్ ప్రోగ్రెస్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అదేవిధంగా కొత్తగా మంజూరు అయిన పిఆర్ మరియు ఆర్డబ్ల్యూఎస్ పనులను క్షేత్రస్థాయిలో త్వరితగతిన పూర్తి చేసి బిల్స్ మొత్తం అప్లోడ్ చేయాలని, అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కూలీల సంఖ్య పెంచాలని, రాబోవు 25 రోజులలో మొత్తం 50000 పని దినాలను కల్పించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో పోలేరయ్య ,ఆర్డబ్ల్యూఎస్ జేఈ నాగ దివ్య, ఈసీ రాజేష్ కుమార్, సాంకేతిక సహాయకులు, బి.ఎఫ్.టి కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ పారిశ్రామిక సంస్థ నూతన ప్రిన్సిపల్‌గా ఎం.రామారావు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలోని ప్రభుత్వ పారిశ్రామిక సంస్థ నూతన ప్రిన్సిపల్ గా ఎం రామారావు శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. తెనాలి ప్రభుత్వ పారిశ్రామిక సంస్థ నుంచి పదోన్నతిపై ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. ఇక్కడ ఎఫ్ఎసి గా పనిచేసిన డి.జె.బి రవీంద్రకుమార్ తిరిగి తాడిపత్రి ప్రభుత్వ పారిశ్రామిక సంస్థకు వెళ్లారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఇక్కడి శిక్షణార్థులను తీర్చిదిద్దుతామని ప్రిన్సిపల్ ఎం రామారావు తెలిపారు. అంతకుముందు నూతన ప్రిన్సిపల్ ఎం రామారావుకు శిక్షణ సంస్థ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మండల కన్వీనర్ కాలువ సన్నన్న



గుమ్మగట్ట,మేజర్ న్యూస్: రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు ఆదేశాల మేరకు శుక్రవారం గుమ్మగట్ట మండలం కలుగోడు గ్రామంలో నిర్వహించిన మిగులు భూముల గ్రామ సదస్సు కార్యక్రమంలో మండల కన్వీనర్ కాలువ సన్నన్న పాల్గొన్నారు. అనంతరం మండల కన్వీనర్ కాలువ సన్నన్న మాట్లాడుతూ, ఎవరైనా రైతులకు మిగులు భూమి సంబంధించిన సమస్యలు ఉన్నట్లయితే, తగిన పత్రాలను అధికారుల వద్దకు తీసుకెళ్లాలని, అధికారులు వాటిని పరిశీలించి న్యాయం చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రజాక్ వలీ , ఆర్ ఐ రామాంజనేయులు వీఆర్వో రుద్రముని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 10మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



పెనుకొండ, మేజర్ న్యూస్ : పెనుగొండ పట్టణం మడకశిర రోడ్డు నందు గల పార్లమెంట్ సభ్యుల కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 10 మంది లబ్ధిదారులకు మంజూరైన 7,65,970లక్షల రూపాయల చెక్కులను హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారధి అందజేశారు. ఈ కార్యక్రమంలో బికే పార్థసారధి కుమారుడు యువ నాయకుడు బికే సాయి కళ్యాణ్ మరియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణ, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోండి

### పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ అష్రాఫ్ అలీ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండలంలోని చిన్న ముష్టూర్ వద్ద ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో వెబ్ డెవలపర్ కోర్సు నందు ఇచ్చే ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిరుద్యోగ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ అశ్రఫ్ అలీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీఎస్ ఎస్ డి సి, పిఎంకె వీ వై ఆధ్వర్యంలో వెబ్ డెవలపర్ కోర్సు కు సంబంధించి మూడు నెలల పాటు ఉచిత శిక్షణ అందజేస్తున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్ తో పాటు వివిధ రకాల ఎమ్. ఎన్.సి కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని గుర్తు చేశారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు మార్చి 10వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. వివరాలకు 8897810480 నెంబర్ కు సంప్రదించాలని ప్రిన్సిపల్ అష్రాఫ్ అలీ మరోసారి గుర్తు చేశారు.

## కసాపురం ఆంజనేయస్వామి హుండీ లెక్కింపు



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు మండలంలోని కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి హుండీ లెక్కింపు శుక్రవారం జరిగింది. స్వామివారి హుండీలు లెక్కింపు చేయగా 29 రోజులకు గాను ఆలయ హుండీల ద్వారా రూ.25,56,798/- లు, 18 గ్రాముల 240 మిల్లి గ్రాముల బంగారం, వెండి 000-910-000, యుఎస్ఏ వన్ డాలర్స్ 3 చీ'ం మరియు అన్నదానం హుండీ ద్వారా 92,260/- లు ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణధికారి ఉప కమీషనరు మేడేపల్లి విజయరాజు, అనువంశిక ధర్మకర్త కే.సుగుణమ్మ, గుంతకల్లు సమూహ దేవాలయాల కార్యనిర్వహణా ధికారి మఠం మల్లికార్జున, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఓ. వెంకటేశ్వరుడు, సూపరింటెండెంట్ వెంకటేశులు, రామ్మోహన్ రావు, ఇతర ఆలయ సిబ్బంది, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, మండి బజార్ బ్రాంచ్ అధికారులు, పోలీసులు, గ్రామ ప్రజలు, వీరభద్ర సేవా సమితి బళ్లారి, శ్రీ హనుమాన్ సేవా సమితి గుంతకల్ వారు ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రైల్వే రీ మోడలింగ్ పనులను తనిఖీ చేసిన సిఆర్ఎస్..

గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ లోని ధర్మవరం రైల్వే స్టేషన్ లో పూర్తి చేసుకున్న యార్డ్ రీ మోడలింగ్ పనులను రైల్వే భద్రతా కమిషనర్ మాధవి తనిఖీలు నిర్వహించారు. సికింద్రాబాద్ సర్కిల్‌కు చెందిన రైల్వే భద్రతా కమిషనర్ మాధవి, డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి శుక్రవారం గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని ధర్మవరం రైల్వే స్టేషన్‌లో తాజాగా పూర్తి చేసిన చేసిన మూడో దశ యార్డ్ రీమోడలింగ్ పనులను, నాన్-ఇంటర్‌లాకింగ్ సాంకేతిక పనులను విస్తృతంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా సీఆర్ఎస్ ధర్మవరం స్టేషన్‌లోని రిలే రూమ్‌ను సందర్శించి, సిగ్నలింగ్ ఏర్పాట్లను సమీక్షించారు. నిర్దేశిత భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా వ్యవస్థలు అమలులో ఉన్నాయా అనే విషయాన్ని సునిశితంగా పరిశీలించారు. అలాగే ధర్మవరం-గుంతకల్లు మధ్య విండో ట్రైలింగ్ తనిఖీ నిర్వహించి, రైలు మార్గం పటష్టత, సామర్థ్యాలను, కీలకమైన భద్రతా మౌలిక సదుపాయాల స్థితిని సమీక్షించారు. మెరుగుదల అవసరమైన ప్రాంతాలను గుర్తించారు. రైలుమార్గం, సున్నిత ప్రాంతాల పరిస్థితి, నిర్వహణ ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించి, రైళ్ల సురక్షిత సమర్థవంతమైన రవాణా నిర్వహణకు అవసరమైన చర్యలను పరిశీలించారు.

**వందే భారత్‌లో డిఆర్ఎం గుప్తా...** గుంతకల్లు రైల్వే డివిజనల్ మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా శుక్రవారం వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలులో గుంతకల్లు-ధర్మవరం సెక్షన్ లో తనిఖీలు నిర్వహించారు. ముందుగా నిర్ణీత కార్యక్రమంలో భాగంగా ఆయన కీలక విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులతో కాలబుర్గీ (గుల్బర్గా) నుంచి బెంగళూరు వెళ్ళే నంబర్ 22231 వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు ఇంజన్ లో గుంతకల్లు-ధర్మవరం సెక్షన్ లో పర్యటించి రైలుమార్గాన్ని, సిబ్బంది పనితీరును పరిశీలించారు.



# మన పల్లె..మన నీరు

▸▸ మొదటి పేజీ తరువాయి



న్నారు. జేఈ మాట్లాడుతూ.. ఈ ఫీడర్ ఛానల్ తలమర్ల చెరువు నుండి ప్రారంభమై, కొడపగానిపల్లి సమీపంలోని వంగపు ఏరు, అక్కడి నుండి కనుముక్కల చెరువు, అనంతరం ధర్మవరం చెరువు వరకు నీరు చేరే విధంగా పనులు చేపట్టబడుతున్నాయని వివరించారు.వేతనాల చెల్లింపులు ఆలస్యం అవుతున్నాయని కూలీలు విన్నవించగా, ప్రభుత్వం నుండి నిధులు విడుదల కావాల్సిఉందని, త్వరలోనే చెల్లింపులు జరుగుతాయని కలెక్టర్ వారికి భరోసా కల్పించారు. మన పల్లె మన నీరు కార్యక్రమం కింద విస్తృత పనులు జిల్లాలో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ వినూత్న కార్యక్రమంలో భాగంగా మన పల్లె.. మన నీరు కార్యక్రమం కింద విస్తృతంగా నీరు కన్సర్వేషన్ పనులు మంజూరు చేయడం జరిగింది.ఇందులో భాగంగాశ్రీ సత్య సాయి జిల్లలో 30 ఫీడర్ ఛానళ్ళు, 200 పంట కుంటలు (ఫారం పాండ్లు), 410 ఇతర నీటి సంరక్షణ పనులు ప్రస్తుతం అమలులో ఉన్నాయి.ఒక చెరువు నుండి మరొక చెరువుకు నీటి వృథాను అరికట్టి, మొత్తం ఫీడర్ ఛానల్ వ్యవస్థను బలోపేతం చేస్తూ చెరువులను నీటితో నింపే విధంగా పనులు చేపడుతున్నారు. పంటలను సంరక్షించే భాగంగా పంటకుంటలను నిర్మించి, పంటలకు సంజీవిగా ఉండేలా రైతులు పంటకుంటల నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ రైతులకు సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏపిడి రమేష్ బాబు, ఎంపీడీవో నటరాజ్, జలవనరుల శాఖ ఇంజనీర్ జమునాబాయి, డ్వామా జీఐఎస్ ఈసీ హరిబాబు, పంచాయతీ కార్యదర్శి సాయినాథ్, మండల ఉపాధి హామీ సిబ్బంది ఏపీఓ సూర్యనారాయణ, జేఈ సీతారాం నాయక్, సాంకేతిక సహాయకులు నరసింహులు, సూర్యనారాయణ, రాఘవేంద్ర, ఏపీడి అసిస్టెంట్ మనోహర్, ప్లాంటేషన్ సూపర్వైజర్లు రామకృష్ణారెడ్డి, జయరాం, క్షేత్ర సహాయకులు విశ్వనాథ్, సుధీర్, మారుతి, నరసింహులు, నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ భారత చెస్ పోటీలకు ఎంపికైన అనంత మెడికోలు బి. దీపక్, కె.లోకేష్ నాయక్

### అభినందించిన అనంత మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎం.విజయశ్రీ

**అనంతపురం, మేజర్ న్యూస్ :** తమిళనాడు భారతిదాసన్ యూనివర్సిటీలో మార్చి నెల 2వ తేది నుంచి 6వ తేది వరకు జరగనున్న దక్షిణ భారత అంతర విశ్వవిద్యాలయాల చెస్ పోటీలకు అనంతపురం ప్రభుత్వ మెడికల్ కళాశాల వైద్య విద్యార్థులు బి. దీపక్ మరియు కె. లోకేష్ నాయక్ డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం తరుపున ద్వితీయ, తృతీయ స్థానము లో ఎంపికై ఈ పోటీలలో పాల్గొనడం కళాశాలకు గర్వకారణమని, చెస్ లో క్రీడాకారులు అద్భుత ఆటతీరు కనబరచడం వలన యూనివర్సిటీకి ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎం. విజయ్ శ్రీ తెలిపారు. అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలలో కూడా ఇదే రకంగా మంచి ప్రతిభ కనబరిచి దక్షిణ భారతదేశంలోని ఉత్తమ ఆటగాళ్లు అవార్డులు సాధించుకురావాలని ఉత్సాహాన్ని నింపి అభినందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం.నరసింహ నాయక్, తదితరులు మాట్లాడుతూ మా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయశ్రీ గారు వైద్య విద్యార్థులు చదువుతోపాటు ఆటలలో కూడా బాగా రాణించాలన్న ఉద్దేశంతో మంచి వసతులు సమకూర్చి, వారిని ప్రోత్సహించడం వలన మునిపెన్నడూ లేనంతగా వైద్య విద్యార్థులు క్రీడలలో కూడా రాణిస్తున్నారని తెలిపారు.



# కోలాహలం.. లంకా దహనం



భక్తజనం నడుమ ఊరేగుతున్న చంద్రమౌళీశ్వరుడు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణములో ఆధ్యాత్మిక ప్రసిద్ధ శైవ క్షేత్రం గవి మఠంలో శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు తుది ఘట్టానికి చేరుకున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం పాల్గుణ శుద్ధ ఏకాదశి సాయంత్రం 7గంటలకు లంకా దహనాన్ని వేడుకగా, కోలాహలంగా, సందడి సందడిగా నిర్వహించారు. గవి మఠం పీఠాధిపతులు శ్రీ చెన్న బసవ రాజేంద్ర స్వాముల ఆదేశానుసారం సహాయ కమిషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్, ఉత్తరాధికారి డాక్టర్ శ్రీ కరిబసవ రాజేంద్ర స్వామి, ఆదోని చౌకీ మఠం పీఠాధిపతులు కళ్యాణ స్వామి ఆధ్వర్యంలో శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి ఉత్సవ మూర్తిని సుగంధ పరిమళాలతో అందంగా అలంకరించి మంగళ వాయిద్యాల నడుమ ప్రదర్శనగా తీసుకెళ్లి వాహనంపై ఉంచి ప్రత్యేక పూజలు జరిపారు. గవి గజలక్ష్మి ( ఏనుగు ) ముందుకు సాగగా, భక్తజన సందోహం నడుమ గవి మఠం ప్రాంగణం నుంచి ఎదురు బసవన్న గుడి వరకు స్వామిని ఊరేగించారు. అనంతరం లంకా దహనం ప్రాంగణానికి చేరుకొని అక్కడ ఉత్సవమూర్తిని కొలువు దీర్చి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. తదుపరి గవి మఠం సిబ్బంది, విశేషంగా తరలివచ్చిన భక్తజన సందడి నడుమ లంకా దహనానికి శ్రీకారం చుట్టారు. రంగురంగుల బాణాసంచా పేల్చడంతో గవి మఠం ప్రాంగణం టపాసుల కాంతులతో వెలుగు లీనింది. మిరిమిట్లు గొలిపే టపాసులు ఆకాశం వైపు వదలడంతో భక్తజనం కేరింతలు కొట్టారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా వేకువ జామునే అర్చకులు విరూపాక్షయ్య గవి మఠంలో వెలసిన గవి సిద్దేశ్వర స్వామికి రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, విశేష పూజలు జరిపారు. లంకా దహనాన్ని పురస్కరించుకొని వేలాదిమంది భక్తులతో గవి మఠ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. లంకా దహనం సందర్భంగా గుంతకల్ డిఎస్పి ఆదేశాల మేరకు ఉరవకొండ అర్బన్ సీఐ మహానంది పర్యవేక్షణలో ఎస్సై జనార్ధన్ నాయుడు తన సిబ్బందితో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గవి మఠం ఏజెంట్ రాజన్న గౌడ్, సిబ్బంది గోపాలకృష్ణ, నారాయణస్వామి, మధు, రఘు, వెంకటేశులు, కరి బసి, గణేష్, వీరశైవ సంక్షేమ సమాజం ప్రతినిధులు నాగన్న గౌడ్, పాటిల్ నిరంజన్ గౌడ్, మహేంద్ర గౌడ్, ఆమిద్యాల వీరేష్, మోపిడి చంద్ర, పాల్తూరు శంకర్, ఎంపీ మల్లికార్జున, నీలకంఠ, సుధాకర్ రెడ్డి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## టెన్త్ పరీక్షలలో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల వ్యాప్తంగా పదవ తరగతి వందరోజుల కార్యక్రమంలో భాగంగా పెరవలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం రాత్రి ఎంఈఓలు నరసింహరాజు, శివప్రసాద్ లు విద్యార్థుల ఇంటి దగ్గరికి వెళ్లి వారి చదువు గురించి, అదే విధంగా వారి ఆరోగ్య పరిస్థితుల గురించి వారి తల్లి,దండ్రులను అడిగి తెలుసుకున్నారు.తగు జాగ్రత్తలతో పాటు టీవీలకు దూరంగా విద్యార్థులను ఉంచాలని సెల్ ఫోన్లు ఇవ్వకూడదని తెలిపారు.మంచి మార్కులు ఎలా తెచ్చుకోవాలో తగు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ముక్కర హరినాథ్, పదవ తరగతి క్లాస్ టీచర్ నాగరాజు, పిడి నరసింహారెడ్డి ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లి,దండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రజాసమస్యలపై నిరంతర పోరాటమే సిపిఐ లక్ష్యం.

### జిల్లా కార్యదర్శి నారాయణస్వామి.

కుందుర్పి (మేజర్ న్యూస్) ప్రజాసమస్తులపై నిరంతరం పోరాటమే భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) లక్ష్యమని సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి సహాయ కార్యదర్శి మల్లికార్జున్ లు పేర్కొన్నారు. మండల పరిధిలోని తూముకుంటలో శుక్రవారం జరిగిన సిపిఐ శాఖ మహాసభకువారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అధికారం కోసం ఆశించకుండా నిరంతరం ప్రజాసమస్యలపై అలపెరుగని పోరాటమే కమ్యూనిస్టుల దేయమ న్నారు.అనంతరం శాఖ కార్యదర్శిగా అంగడి మంజునాథ,సహాయ కార్యదర్శిగా మఠం నాగభూషణలను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శివలింగప్ప, సీనియర్ నాయకులు గోపాల్ కళ్యాణదుర్గం తాలూకా ప్రధానకార్యదర్శి తిమ్మసముద్రం గోపాల్ అనేకమంది సిపిఐ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు



## గంగాభవాని దేవాలయంలో హుండీ లెక్కింపు

### పెరిగినా ఆదాయం



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి మండల పరిధిలోని గంగాదేవి పల్లి గ్రామ సమీపంలో వెలిసిన గంగాభవాని దేవాలయంలో శుక్రవారం శాశ్వత హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. హుండీ లెక్కింపులో భాగంగా గత సంవత్సరం రూ. 2,28,284 రాగా ఈ సంవత్సరం 8 నెలల మొత్తం రూ.3,22,086 ఆదాయం వచ్చినట్లు ఈవో రామాంజనేయులు తెలిపారు. అలాగే దేవాలయంలో షాపుల నిర్వహణ కోసం జరిగిన వేలంపాట లో గత సంవత్సరం తో పోల్చుకుంటే, ఈ సంవత్సరం ఆదాయం పెరిగినట్లు తెలిపారు. పూజా సామాగ్రి విక్రయముకు గత సంవత్సరం రూ.4 లక్షల 60 వేలు రాగా, ఈ సంవత్సరం 4 లక్షల 61వేలు వచ్చినట్లు తెలిపారు. తలనీలలో ప్రోగులో గతంలో రూ. 1,35,000 రాగా, ప్రస్తుతం రూ. 1,36,000 వచ్చినట్లు తెలిపారు. అలాగే మొదటిసారి నిర్వహించిన బొమ్మలు,గాజులు విక్రయ వేలం రూ. 10 వేలు, ఐస్ క్రీమ్ విక్రమ్ కోసం రూ. 30 వేలు వచ్చినట్లు తెలిపారు. అలాగే హోటల్ నిర్వహణ వేలం కోసం గతం సంవత్సరం రూ. 1,95,000 జరిగింది. ప్రస్తుతం ఈ సంవత్సరం హోటల్ నిర్వహణ కోసం వేలం పాటకు ఎవరు ముందుకు రాకపోవడంతో ఈ అంశాన్ని వాయిదా వేసినట్లు ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ అధికారి ఎం వన్నూరు స్వామి, ఆలయ అధికారి సి. రామాంజనేయులు, ఆలయ చైర్మన్ వి. రామసుబ్బారెడ్డి, సభ్యులు, గ్రామ పెద్దలు జయరామిరెడ్డి,భాస్కర్ రెడ్డి, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది రవీంద్ర, మరియు వేలంపాట దారులు పాల్గొన్నారు.

## పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం

### బూత్ స్థాయి నుంచి బిజెపి బలోపేతానికి కార్యాచరణ రాయలసీమ జిల్లాల ప్రశిక్షణ మహా అభియాన్‌లో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** బిజెపి చరిత్ర, సిద్ధాంతాలు, కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో .. ఇంటింటికి తీసుకెళ్లి వివరిస్తామని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం జిల్లా కేంద్రంలోని అలెగ్జాండర్ హోటల్లో బిజెపి రాయలసీమ స్థాయి ప్రశిక్షణ అభియాన్ శిక్షణ





తరగతులు బిజెపి నాయకులు, కార్యకర్తలకు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పివిఎన్ మాధవ్ హాజరై మాట్లాడుతూ.. బిజెపి చరిత్ర, పార్టీ సిద్ధాంతాలు, పార్టీ సభ్యత్వం, పార్టీ నిర్మాణం పై ఎలా పని చేయాలి, కార్యాచరణ ఎలా ఉండాలి అనే అంశాలు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రజలకు ఇంటింటికి వెళ్లి వివరించేందుకు... మండల స్థాయి ప్రశిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని మాధవ్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 944 ప్రశిక్షణ కేంద్రాలు మండలాలు బిజెపికి ఉన్నాయని, ప్రతి ప్రశిక్షణ కేంద్రంలోనూ .. బిజెపి నాయకులకు, కార్యకర్తలకు .. శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బిజెపిను బూత్ స్థాయి , గ్రామస్థాయి నుండి బలోపేతమే లక్ష్యంగా... విస్తృతమైన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో గ్రామీణ ప్రజల సమస్యల పరిష్కారానికి జనతా వారిది నిర్వహిస్తున్నామని, ప్రతి కలెక్టర్ ఆఫీసు, బిజెపి కార్యాలయాల్లో ప్రజల సమస్యలపై అర్జీలు తీసుకుంటున్నామని తెలిపారు. మాన్ కీ బాత్ లో ప్రధాని మోడీ మాట్లాడే అంశాలను అన్ని వర్గాల వీక్షణపై క్విజ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి అనంతపురం జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె దేవానంద్, కాపు రామచంద్రారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర సేల్స్ కన్వీనర్ కణంపల్లి చిరంజీవి రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి, బిజెపి అనంతపురం, కర్నూలు జిల్లాల, అధ్యక్షులు కార్యదర్శులు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బసంపల్లిలో 'మన పల్లె - మన నీరు'

### ఫారమ్ పాండ్ పనులను ప్రారంభించిన కలెక్టర్

**చెన్నేకొత్తపల్లి (మేజర్ న్యూస్ ):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన 'మన పల్లె - మన నీరు' కార్యక్రమంలో భాగంగా, సికేపల్లి మండలం బసంపల్లి గ్రామ పంచాయతీలో జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా బి. హరి శంకర్ అనే రైతు పొలంలో రూ. 61,000 వ్యయంతో నిర్మించనున్న ఫామ్ పాండ పనులకు ఆయన భూమి పూజ చేసి, ఉపాధి శ్రామికులతో కలిసి పనిని ప్రారంభించారు. ఉపాధి హామీ రోజులు 150కి పెంపు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం కింద పని దినాలను 100 రోజుల నుండి 150 రోజులకు పెంచినట్లు వెల్లడించారు. 100 రోజులు పూర్తి చేసుకున్న కూలీలకు అదనంగా మరో 50 రోజులు పని కల్పించి, కూలీల శాతం పెంచాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రైతు పొలంలో ఫామ్ పాండ్ పనులు జరిగేలా చూడాలని ఆయన సూచించారు. ప్యాదిండి పంచాయతీలో సీసీ రోడ్డు పనుల పరిశీలన అనంతరం ప్యాదిండి గ్రామ పంచాయతీ పరిధిలోని నామాల గ్రామంలో కొత్తగా మంజూరైన సీసీ రోడ్డు పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ పంచాయతీలో భారీ నిధులతో రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు: నామాల గ్రామం లో రూ. 49.50 లక్షలు,చందమూరు గ్రామం: రూ. 49.50 లక్షలు మొత్తం: రూ. 99 లక్షల వ్యయంతో 1.80 కిలోమీటర్ల మేర సీసీ రోడ నిర్మాణం జరగనుంది. ఈ కార్యక్రమంలో పథక సంచాలకులు విజయ ప్రసాద్, సహాయ పథక సంచాలకులు చలపతి, ఎంపీడీవో బాలకృష్ణ, ఏపీవో జయమ్మ, ఈసీ రమేష్, సాంకేతిక సహాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు, ఉపాధి శ్రామికులు, గ్రామ సర్పంచ్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## ప్రత్యేక అలంకరణలో బుగ్గ రామలింగేశ్వరుడు

**పుట్లూరు మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని పెన్నా నది ఒడ్డున వెలసిన బుగ్గ రామలింగేశ్వరుడు శుక్రవారం ప్రత్యేక పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా బుగ్గ రామలింగేశ్వరికి అర్చకులు తెల్లవారుజాము నుంచే అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లను ప్రత్యేక పుష్పాలంకరణలో స్వామివారి దర్శనం భక్తులకు కల్పించారు. శివనామస్మరణతో స్వామివారి దర్శించుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.



## లాంఛనంగా ప్రారంభమైన జనసేన పార్టీ సభ్యత్వ నమోదు

**పుట్లూరు,మేజర్ న్యూస్ :** శింగనమల నియోజవర్గంలో జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శులు చొప్పా చంద్రశేఖర్, బొమ్మన పురుషోత్తమ రెడ్డి లాంచనంగా ప్రారంభించారు. జనసేన పార్టీ ఆశయ సాధనలో భాగంగా ప్రతి కార్యకర్తకు అండగా ఉండాలని అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా శింగనమల మండలం కల్లుమడి, ఆకులేడు గ్రామాలలో జనసేన పార్టీ సాధకులు మధు,శివభరత్ లతో కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శులు మాట్లాడుతూ ప్రతి ఒక్క జన సైనికుడు వీర మహిళ సామాన్య ప్రజలు ఉద్యమి సభ్యత్వ నమోదు చేసుకొని క్రియాశీలక మెంబర్ నుండి నాయకులుగా ఎదిగి అలాగే వారి కుటుంబానికి ఆసరాగా ఉండేలా సభ్యత్వం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని గ్రామ,గ్రామాన బిపవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని బలపరచడంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాలుపంచుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శింగనమల మండల ఉపాధ్యక్షుడు బెందల సాయి శంకర్,జన సైనికులు మహేష్, నాగరాజు, వీర మహిళలు లలితమ్మ,ధనలక్ష్మి, గ్రామ యువకులు మల్లికార్జున, సురేష్, కేశవయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఏఐ టెక్నాలజీ ఈ- టికెట్ మిషన్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట

**కదిరి అర్బన్, మేజర్ న్యూస్ :** ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మూడు ఏ ఐ ఆన్లైన్ ఈ టికెట్ మిషన్లను శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రారంభించారు. మొదటగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సతీమణి కందికుంట యశోదాదేవిలు ఆలయానికి చేరుకోగానే ఆలయ ఈవో వెండిదండి శ్రీనివాసరెడ్డి, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ఏర్పాటుచేసిన ఏఐ టెక్నాలజీ మిషన్లకు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఏఐ టెక్నాలజీ ద్వారా ఆన్లైన్ లో స్వామి వారి దర్శనం, అభిషేకం, అర్చనలు, పూజా కార్యక్రమాలు, కేశఖండన తదితర వాటికి ఆటోమేటిక్ టికెట్ వెండింగ్ మిషన్ల ద్వారా భక్తులు ఈ సేవలు పొందవచ్చని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వెండి దండి శ్రీనివాసరెడ్డి, పచ్చి పులుసు సూరి, అర్చకులు కుమారస్వామి, ఆలయ అధికారులు పాల్గొన్నారు.





## గజమాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెదేపా నాయకులు



రాప్తాడు మేజర్ న్యూస్ : మండల తెదేపా ఇన్చార్జ్ ధర్మవరపు మురళి జన్మదినం సందర్భంగా ఆయన స్వగృహంలో శుక్రవారం తెదేపా నాయకులు ఇంద్ర , కొండప్ప ఆధ్వర్యంలో భారీ గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ధర్మవరం మురళి ఎంతో కృషి చేస్తున్నారని ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు వారు తెలిపారు అనంతరం భారీ కేక్ ను కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు ఈ కార్యక్రమంలో రోలర్ నాగరాజు , చిదకొండ బీరప్ప , సూరి, మురళి తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నేడు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ



తాడిమర్రి మేజర్ న్యూస్ : మండలంలో శనివారం ఎన్టీఆర్ భరోసా ప్రభుత్వ సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో కలిపి మొత్తం 5,929 మంది లబ్ధిదారులకు రూ. 2,68,19,800 మొత్తాన్ని పంపిణీ చేయనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకట రంగారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫిబ్రవరి నెలలో 28 రోజులు మాత్రమే ఉండగా, 28వ తేదీ ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే శనివారం (27వ తేదీ)నే సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. అర్హులైన లబ్ధిదారులు తమ ఇళ్ల వద్దనే ఉండి పింఛన్లు స్వీకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.

## బాల్య వివాహంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించిన అధికారులు



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల పంచాయతీ పరిధిలోని గుమ్మయ్యగారిపల్లి గ్రామంలోని ఎస్సి కాలనీలోని ఓ కుటుంబంలో బాల్య వివాహం జరుగుతున్నట్టు అధికారులకు సమాచారం అందడంతో వెంటనే స్పందించిన స్థానిక ఎంపీడీవో కమల బాయ్ ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల గుమ్మయ్య గారిపల్లి ఎస్సి కాలనీలో బాల్య వివాహానికి అడ్డుకొని బాలిక కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు మూలంగా భవిష్యత్తులో జరిగే పరిణామాలు అనర్థలు గురించి స్పష్టంగా వివరించి తల్లిదండ్రులకు హితబోధ చేసి వారికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంగన్వాడీ టీచర్లు విజయమ్మ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో సైన్స్ ఎక్స్ పో



కదిరి టౌన్, మేజర్ న్యూస్: పట్టణంలోని నారాయణ పాఠశాలలో శుక్రవారం భౌతికశాస్త్ర ,రసాయన, జీవశాస్త్ర తదితర సంబంధిత శాస్త్రాల పరిశోధనలు నిర్వహించారు. ఏజీఎం రమేష్ బాబు ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ పఠాన్ సర్ఫరాజ్ ఖాన్ పర్యవేక్షణలో కార్యక్రమాన్ని నిర్వహించారు. 8,9వతరగతుల విద్యార్థులచే పరిశోధనలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు సైన్స్ పరిజ్ఞానాన్ని ప్రయోగాల ద్వారా నిర్వహించి వారిని ప్రోత్స హిస్తున్నామన్నారు. రానున్న సైన్స్ డే కార్యక్రమానికి విద్యార్థులు సన్నద్ధం చేస్తున్నామని తెలిపారు. అనంతరం ఉత్తమ పరిశోధనలు, ప్రయోగాలు ప్రదర్శించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఏవో జక్రియ, ప్రోగ్రాం ఇన్చార్జి రెడ్డి హరిత, సాఫ్ట్ స్కిల్స్ శ్వేత, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణ వేణి అధ్యాపకులు దినేష్ , విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ వైద్య నిపుణులు లేనిదే కాన్పులు నిర్వహించరాదు..

పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రులలో స్త్రీ వైద్య నిపుణులు, మత్తు వైద్య నిపుణులు లేనిదే కాన్పులు నిర్వహించరాదని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి సురేష్ బాబు పేర్కొన్నారు. జనవరి నెలలో జిల్లా వ్యాప్తంగా సంభవించిన మాత శిశు మరణాలు పై శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ ఈ ఏడాది జనవరిలో సంభవించిన ఒక మాతృ మరణం, 9 శిశు మరణాలపై కూలంకుషంగా కేసుల వారిగా చర్చించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుల సమక్షంలో సంభవించిన మాతృ మరణం, శిశు మరణాల మృతికి గల కారణాలను, ఆసుపత్రులలో చేయబడిన చికిత్సల ఆధారంగా మృతి చెందిన బాలింత, శిశువుల మరణాలను నివారించదగిన చర్యలు తీసుకొనుటలో ఏవైనా లోపాలు ఉన్నాయా అని ఆరా తీశారు. ఒక తల్లి మృతికి కారణమైన లోపాలను



వైద్యులకు సూచనలుతున్న ఇమ్యునైజేషన్ అధికారి సురేష్ బాబు..

సంబంధిత ప్రైవేట్ ఆస్పత్రి వైద్యులకు వారి లోపాలను తెలియపరచి, ముందు ప్రైవేట్ ఆసుపత్రులలో తగిన వైద్యులు లేనిదే కాన్పులు నిర్వహించరాదని ఆదేశించారు. జన్మనిస్తూ ఏ తల్లి మరణించకూడదు – జన్మిస్తూ ఏ శిశువు చనిపోకూడదు అనే లక్ష్యంతో వైద్యులు, క్షేత్రస్థాయి సిబ్బంది, సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. సమావేశంలో డిపిహెచ్ఎన్ఓ వీరమ్మ, సిహెచ్ఓ వన్నప్ప, సంబంధిత ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది, ఆరోగ్య ఆశ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా రేణుక ఎల్లమ్మ దేవి రెండవ వార్షికోత్సవ వేడుకలు

గోరంట్ల, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన గోరంట్ల పట్టణంలో వెలసిన ఈడిగ కులస్తులు ఆరాధ్య దైవం శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి రెండవ వార్షికోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గోరంట్ల పట్టణంలోని పూలేరు రోడ్డు నందు నాగుల భావి వద్ద వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయంలో గోరంట్ల మండల ఈడిగ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రెండవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెండవ వార్షికోత్సవ సందర్బంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించారు. అమ్మవారికి అభిషేకాలు వేదమంత్రాలతో పురోహితులు నాగేంద్రప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం గంగపూజ, పుణ్య ఆవాచనము, కలస స్థాపన, నవగ్రహ రక్షాబంధన కార్యక్రమం, ప్రధాన దేవత అవగాహన అభిషేకం, యాగశాల, ఆరాధన, గ్రహ దేవి కల, గణేశ/నవగ్రహదేవి కలప్రధాన హోమం, పూర్ణ పూర్ణాహుతి, కుస్మాండబలి చేదన దేవి దర్శనం అలంకరణ, మహా మంగళహారతి, తీర్థ ప్రసాదాలు



వినియోగం, అన్న ప్రసాదన్న వితరణతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే సాయంత్రం గోరంట్ల పుర వీధుల గుండా శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి మాతను వెండి రథంపై ప్రత్యేకంగా అలంకరించి మంగళ వాయిద్యాలతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. రేణుక ఎల్లమ్మ అమ్మ వారి రెండవ వార్షికోత్సవ వేడుకలకు ఈడిగ గౌడ సంఘం నాయకులు, కులస్తులు, అమ్మవారి భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ మారెమ్మ దేవాలయంలో ఉచిత వైద్య శిబిరం



గోరంట్ల, మేజర్ న్యూస్ : పంచాయతీ పరిధిలోని గుమ్మయ్యగారి పల్లిలో వెలసిన శ్రీ మారెమ్మ దేవాలయంలో ఉచిత గుండె, కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి దేవరాజు స్వామి నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రతి నెలా నిర్వహిస్తున్న వైద్య శిబిరాల్లో భాగంగా ఈ గుండె, కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి కిమ్స్ సవేరా ఆసుపత్రి వైద్య బృందం భక్తులకు ఉచిత గుండె, కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి సలహాలు, మందులు అందజేశారు. గుండె సంబంధిత సమస్యలపై కూడా అవగాహన కల్పించారు. ఉచిత వైద్య శిబిరములో 65 మందికి పరీక్షలు నిర్వహించారు. గుండెకు సంబంధించి 02 కంటికి సంబంధించి 10మందికి ఆపరేషన్ కొరకు అనంతపురం సవేర ఆస్పత్రికి రేఫర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్డియాలజీ వైద్యులు డాక్టర్ ఆదిశేషులు నాయుడు, మార్కెటింగ్ మేనేజర్ ఆనంద్, కోఆర్డినేటర్ నరేంద్ర, టుడి ఎకో టెక్నీషియన్ భావన, కంటి టెక్నీషియన్ ఇర్ఫాన్, భారతి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరై నా రోగులకు భోజనలు ఏర్పాటు చేయగా ఈ వైద్య శిబిర్యానికి విశేష స్పందన లభించింది.

## కష్టపడి, ఇష్టపడి చదివినప్పుడే అనుకున్న ఫలితాలు లభిస్తాయి : హెడ్మాస్టర్ పద్మావతి



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : కష్టపడి, ఇష్టపడి చదివినప్పుడే అనుకున్న ఫలితాలు లభిస్తాయి అని హెడ్మాస్టర్ పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కొత్తపేటలో గల ఎస్పిసిఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు సరస్వతి పూజను నిర్వహించారు. అర్చకులు నాగ నరసింహచార్యులు విద్యార్థుల చేత సరస్వతి పూజను వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడమ నిర్వహించారు. అనంతరం హెడ్మాస్టర్ పద్మావతి మాట్లాడుతూ ప్రస్తుతం పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు దగ్గరలో ఉన్నందున, ఒత్తడికి గురు గాకుండా ప్రశాంతతో చదువుకోవాలని తెలిపారు. ఆట పాటలకు, టీవీలకు, సెల్ ఫోన్లకు కచ్చితంగా దూరంగా ఉండాలని తల్లిదండ్రులు కూడా పరీక్షల సమయంలో తమ పిల్లలను ప్రోత్సహిస్తూ, వారికి చేదోడు వాదోడుగా ఉండాలని తెలిపారు. అనంతరం హెచ్ఎం తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆశీస్సులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కరుణ, సుధామణి, శాల్దేవి, హేమలత, సురేఖ, లతా, సురేష్, నిర్మల్ కుమార్, నాగభూషణ, చలపతి, వెంకట రాముడు, ఆదినారాయణ, రఫీ, బాబు కృష్ణ, అన్వేషర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## హెరిటేజ్ ఆధ్వర్యంలో నూతన రంగులు దిద్దుకున్న కుర్లపల్లి ప్రభుత్వ పాఠశాల



లేపాక్షి మేజర్ న్యూస్ :- మండల పరిధిలో గల కుర్లపల్లి గ్రామంలో హెరిటేజ్ ఫుడ్స్ ఆధ్వర్యంలో 24 లక్షల రూపాయలతో ప్రభుత్వ ఎంపీపీ ఎస్ పాఠశాలకు మరమ్మతులు చేపట్టారు, ఈ విషయమై శుక్రవారం నాడు హిందూపురం ఎమ్మెల్యే పిఏ బాలాజీ, హెరిటేజ్ సిబ్బంది పాఠశాలలను ప్రారంభించారు నూతనంగా పాఠశాల భవనంలోని బోర్డులు, అడిషనల్ క్లాస్ రూమ్ లో, టాయిలెట్, డ్రింకింగ్ వాటర్, కాంపౌండ్ వాల్, పెయింటింగ్ తదితర సదుపాయాలను విద్యార్థులకు వారు కల్పించారు , ఈ హెరిటేజ్ సీఈవో మోహన్, బిజినెస్ డెవలపర్ రాహుల్ త్యాగి, శాంతను, సంజీవ్ కుమార్ లు పాల్గొన్నారు, వీరితోపాటు స్థానిక కన్వీనర్ అభిలాష్ , మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, జనసేన పార్టీ మండల కన్వీనర్ బాలాజీ, ప్రధానోపాధ్యాయులు నాగరాజప్ప, గ్రామస్తులు గంగిరెడ్డి, గలిబిపల్లి శివశంకర్, రఫీక్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : జిల్లాకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచిన గోడం వద్ద 24-7 ప్రకారం నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా ధర్మవరం పట్టణం మార్కెట్ యార్డ్ లో ఉన్న ఈవీఎం గోడమును రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడి భద్రతా చర్యలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. అనంతరం వివిధ అంశాలలో రాజకీయ పార్టీ ప్రతినిధులు అడిగిన సందేహాలకు కలెక్టర్ సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో ధర్మవరం ఇన్‌ఛార్జ్ ఆర్డీవో రామసుబ్బయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దేవ దేవుని బ్రహ్మోత్సవాలకు అంకురార్పణం



**విద్యుత్ దీప కాంతులతో శోభాయమానంగా వెలుగుతున్న ఖాద్రీశుని ఆలయం**

**నేటి శ్రీవారి కల్యాణానికి ముస్తాబవుతున్న కళ్యాణ వేదిక**





**కదిరి, మేజర్ న్యూస్:** దేవదేవుని (లక్ష్మీన రసింహస్వామి) బ్రహ్మోత్సవాలకు శుక్రవారం రాత్రి ఆలయంలోని యాగశాలలో అంకురార్పణను ఆలయ ప్రధానార్చకులు ఏవీ నరసింహాచార్యులు, ఇతర అర్చకులు శాస్త్రోత్తంగా నిర్వహించారు. రావి చెట్టు కింద ఉండే పుట్టమట్టిని తీసుకొచ్చి కుండలకు నింపుతారు. చంద్రుని ప్రార్థిస్తూ.. అర్చకులు వాటిలో నీరు పోసి నవధాన్యాలు చల్లుతారు. అర్చకులు బ్రహ్మోత్సవాలలో నవధాన్యాలు పోసిన కుండలకు కొద్దిగా నీరు పోసి నారు పెరిగేందుకు చూస్తారు. అలాగే మేళతాళ వాయిద్యాలు అర్చకులు మంత్రోచ్చారణలు చేస్తూ అష్టదిక్పాలకుల ద్వారా దేవతలను స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ఉభయదారులుగా బెంగళూరుకు చెందిన కె ఎన్ ప్రభాకర్, వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వెండిదండి శ్రీని వాసరెడ్డి, అర్చకులు పాల్గొన్నారు. శ్రీవారి కల్యాణానికి భారీ ఏర్పాట్లు పక్షం రోజుల పాటు జరిగే శ్రీవారి బ్రహ్మోత్సవాలలో ఈ ముఖ్యమైన ఉత్సవం స్వామివారి కల్యాణోత్సవం. శనివారం ఆలయంలోని కళ్యాణ వేదిక వద్ద స్వామివారి కల్యాణోత్సవం అత్యంత వైభవంగా జరగనుంది. శ్రీవారి కల్యాణోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సారథ్యంలో కళ్యాణ వేదికను బెంగళూరు నుంచి ప్రత్యేకంగా తీసుకొచ్చిన వివిధ రకాల పుష్పాల అలంకరణతో శోభాయమానంగా మారింది. అలాగే ఆలయంలో ఏర్పాటు చేసిన విద్యుత్ దీప కాంతులతో ఆలయం మిరమిట్లు గోల్పుతోంది. ప్రధానంగా ఆలయ తూర్పు రాజగోపురం వద్ద విద్యుత్ కాంతులతో విరాజిల్లుతోంది. స్వామివారి కల్యాణోత్సవం సందర్భంగా మహిళా భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉంది. స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొనే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు ఎమ్మెల్యే కందికుంట సూచనలు మేరకు ఏర్పాట్లను చేపడుతున్నారు.

# సైన్స్‌తో విద్యార్థుల ప్రతిభ మెరుగు



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:** విద్యార్థులకు సైన్స్ పై పోటీలు నిర్వహిస్తే వారిలో ఉన్నఆసక్తిని, ప్రతిభను వెలికితీయవచ్చని శ్రీ జ్ఞానసాయి విద్యానికేతన్ కరస్పాండెంట్ కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక జడ్పీఉన్నత పాఠశాల నందు హెల్పింగ్ హాండ్స్ సాకారంతో విద్యార్థులకు సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఇందులో కోల్ అండ్ థర్మాపవర్ అంశంపై విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు పిడి గోపీనాథ్ చేతుల మీదుగా బహుమతులు అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్ఞానసాయి విద్యానికేతన్ డైరెక్టర్ కీర్తన, సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నవారిలో ఉన్నారు.

# అదుపు తప్పిన ద్విచక్ర వాహనం.. తీవ్రంగా గాయపడిన యువకులు



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండలంలోని బొగ్గలపల్లి - రామాపురం మధ్య ఉన్న ప్రమాదకర మలుపు వద్ద శుక్రవారం ద్విచక్ర వాహనం అదుపు తప్పిన సంఘటన లో కదిరి మండలంలోని మరువ తండాకు చెందిన యువకుడు ప్రవీణ్ నాయక్, గొల్లోల్ల చెరువు తండాకు చెందిన రవీంద్ర నాయకులు తీవ్రంగా గాయపడ్డారు. అలాగే మరో వ్యక్తికి గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. వీరు పుట్టపర్తి నుంచి కదిరికి వస్తుండగా ప్రమాదకర మలుపులో ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు తెలిసింది.గాయపడిన వారిని చికిత్సల నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అనంతపురం జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక శుక్రవారం స్థానిక ఎన్జీవో కార్యాలయంలో నిర్వహించారు. ఎన్నికల అధికారులుగా రాష్ట్ర సంఘం సహా అధ్యక్షులు జీఎస్ కరీం, సహా ఎన్నికల అధికారిగా రాష్ట్ర సంఘం కార్యదర్శి మద్దిలేటి రెడ్డి వ్యవహరించారు. అనంతరం పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులుగా బి పెద్దన్న గౌడ్, అసోసియేట్ ప్రెసిడెంట్ గా బి ప్రభాకర్, జనరల్ సెక్రెటరీగా ఎస్ జయ రామప్ప, ట్రెజరర్ గా బి కృష్ణప్ప, ఆర్గనైజింగ్ సెక్రటరీగా చంద్రశేఖర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ లుగా జై మహమ్మద్, సి నారాయణ, డివై రఘురాం, జి రమేష్ కుమార్, బి పుల్లప్ప, హెచ్ జయరాం, ఎన్ ఎస్ వరదరాజులు, జాయింట్ సెక్రటరీగా కే వేణుగోపాల్, మధుసూదన్, సి అనంతయ్య, కె.వి దివాకర్, ఆదిలక్ష్మి, నాగ వేదిస్వరి, మస్తాన్ లను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులతో రాష్ట్ర ఎన్నికల అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు, హక్కుల సాధన కోసం ముందుండి పోరాడుతామని, పెన్షనర్ల పక్షన అండగా నిలబడతామని వారు తెలియజేశారు.

# ప్రత్యేక అలంకరణలో గాయత్రి దేవి



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని సంజీవ్ నగర్ లో వెలసిన శ్రీ వేదమాత గాయత్రి దేవి అమ్మవారు ప్రత్యేక పుష్ప అలంకరణలో శుక్రవారం భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి తెల్లవారుజామున అర్చకులు,అభిషేకాలు, కుంకుమార్చనలు లాంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పుష్పాలంకరణల అమ్మవారిని అలంకరించారు. అమ్మవారిని దర్శించుకోవడానికి పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున బారులు తీరారు.

# ఎస్వీ కళాశాలలో డిజిటల్ మార్కెటింగ్ పై విద్యార్థులకు శిక్షణ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని ఎస్వీ డిగ్రీ పీజీ కళాశాలలో ద్వితీయ , తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన డిజిటల్ మార్కెటింగ్ ఆఫ్‌లైన్ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమం కళాశాల వైస్ చైర్మన్ సి. చక్రధర రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్.ఏ.వి. ప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించే ఇలాంటి మరెన్నో నైపుణ్యాభివృద్ధి, శిక్షణా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కచ్చితంగా నిర్వహిస్తామని, విద్యార్థులను ఆధునిక ఉద్యోగావకాశాలకు సిద్ధం చేస్తామని దీనికి కళాశాల యాజమాన్యం కట్టుబడి ఉన్నట్లు అయన తెలిపారు.కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఏ. శ్రీనాథ్ ప్రసంగిస్తూ డిజిటల్ యుగంలో మార్కెటింగ్ నైపుణ్యాల యొక్క ప్రాముఖ్యతను వివరించి, విద్యార్థులు నేర్చుకున్న జ్ఞానాన్ని వృత్తి జీవితంలో వినియోగించుకోవాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎస్. సాయిరామ్, ట్రైనర్ ఖాజీ సయ్యద్ మొయినుద్దీన్, అదనపు జిల్లా నైపుణ్యాభివృద్ధి ఎగ్జిక్యూటివ్ పి.జి. జగన్ యాదవ్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సైన్స్ సంబరాలలో సత్తా చాటిన రెయిన్‌బో పాఠశాల విద్యార్థులు

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** రెయిన్బో ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు కె. వేదసారిక, జి. హర్షవర్ధన్ రెడ్డి, యువసేన హెల్పింగ్ హ్యాండ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్టాత్మకమైన 8వ సెన్స్ పిరమిడ్ ప్రాజెక్ట్ లో మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించడం మా పాఠశాలకు అత్యంత గర్వకారణం. విద్యార్థుల కృషి, ప్రతిభ, అంకితభావం ఈ విశిష్ట విజయానికి దోహదపడ్డాయి.అలాగే ఆధునిక పద్ధతులను ఉపయోగించి సెన్సార్ స్ట్రీట్ లైట్ తయారు చేసిన ప్రాజెక్ట్ నమూనాకు ఎం. దీక్షిత(9వ తరగతి), కే మనోజ్(8వతరగతి) కన్సోలేషన్ బహుమతిని విద్యార్థులు కైవసం చేసుకోవడం జరిగింది. అలాగే ఆటోమేటిక్ స్ట్రీట్ లైట్ ను తయారు చేసిన ఎన్. హర్ష, మహీధర్ ఆరవ తరగతి విద్యార్థులు కూడా కన్సోలేషన్ బహుమతిని కైవసం చేసుకుని మండల స్థాయిలో తిరుగులేని విజయాన్ని సాధించారు.ఈ విజయంతో రెయిన్బో పాఠశాల ప్రతిష్ట మరింత పెరిగింది.ఈ సందర్భంగా విజేత విద్యార్థులకు, వారికి మార్గనిర్దేశం చేసి ప్రోత్సాహం అందించిన పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందికి అలాగే తల్లిదండ్రులకు హృదయపూర్వక అభినందనలు మన స్ఫూర్తిగా యాజ మాన్యం తరుపున తెలియజేస్తున్నామన్నారు.విద్యార్థులు ఇలాగే మరిన్ని విజయాలు సాధిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనసారా ఆకాంక్షిస్తున్నానని ప్రధానోపాధ్యాయులుజయసింహా రెడ్డి పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగానే ఎస్సై మల్లికార్జున్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రతి విద్యార్థి లక్ష్య సాధనకు కృషి చేయాలి

## ఎంపీడీవో శకుంతల

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** తల్లిదండ్రుల కష్టాన్ని వారి ఆశయాలను గుర్తించి పాఠశాల స్థాయి నుంచి చిన్నారులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకు క్రమశిక్షణ, ఏకాగ్రతతో కృషి చేయాలని ఎంపీడీవో శకుంతల తెలిపారు. శుక్రవారం స్థానిక కేజీబీవీ పాఠశాల తరఫున 10వ తరగతి పరీక్షలకు హాజరవుతున్న 38 మంది విద్యార్థినిలకు ఎంపీడీవో శకుంతల తన సొంత నిధులు వెచ్చించి పరీక్షలకు అవసరమైన అట్ట, పెన్నులు, పౌచ్ లు అందజేశారు. అలాగే కేజీబీవీ పాఠశాలలోని అన్ని తరగతులకు చెందిన 250 మంది విద్యార్థినిలకు ప్రభుత్వం మంజూరు చేసిన దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శకుంతల మాట్లాడుతూ తల్లిదండ్రులకు దూరంగా వసతి గృహాలలో చదువుకుంటున్న విద్యార్థులు చదువు ద్వారా ఉన్నత స్థాయికి చేరుకొని వారి తల్లిదండ్రులకు గ్రామానికి పాఠశాలలకు కీర్తి తేవాలని కోరారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాది వంటి విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పరీక్షా సమయంలో ఎటువంటి ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలకు హాజరుకావాలని తద్వారా మంచి ఫలితాలు సాధించే అవకాశం లభిస్తుందన్నారు. ప్రభుత్వ సూచనలు మేరకు పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంచడానికి ఉపాధ్యాయులు విద్యార్థులు తమ వంతు సాయం అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఫక్రుబి. ఎంఈఓ లు వెంకటా చలపతి, రమణప్ప, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# వ్యవసాయ విలువ వృద్ధికి ఎఫ్‌పీఓలే మార్గం



- సెర్ప్ అడిషనల్ సీఈవో
- క్షేత్ర సందర్శనలో రాష్ట్రస్థాయి అధికారులు

తనకల్లు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో చౌడేశ్వరి రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న కోల్డ్ స్టోరేజ్ గోదాము, ఇన్‌పుట్ షాప్ నిర్వహణపై శుక్రవారం రాష్ట్రస్థాయి అధికారులు క్షేత్రస్థాయి సందర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సెర్ప్ అడిషనల్ సీఈవో శ్రీరాముల నాయుడు, డైరెక్టర్ మహిత, ఎల్ హెచ్ శ్రీనివాసులు, జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ నరసయ్య, అన్నమయ్య జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ రామిరెడ్డి, డిపిఎం రామ్మోహన్ తో పాటు రాష్ట్రంలోని 26 జిల్లాల ఎల్ హెచ్ డీపీఎంలు, ఏపీఎంలు పాల్గొన్నారు.కోల్డ్ స్టోరేజ్ గోదాము నిర్వహణ, ఇన్‌పుట్ షాప్ కార్యకలాపాలు ఎలా సాగుతున్నాయో ప్రత్యక్షంగా పరిశీలించిన అధికారులు, నిర్వ హణ విధానంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ పలు సూచనలు అందించారు. సెర్ప్ సీఈఓ శ్రీరాములు నాయుడు మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారుల సంస్థల ద్వారా ఇన్‌పుట్ అవుట్‌పుట్ వ్యాపార కార్యకలాపాలు అన్ని జిల్లాల్లో విస్తరించాలని తెలిపారు.



అలాగే విలువ ఆధారిత వ్యవసాయ అభివృద్ధి కోసం ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు దిశగా ముందడుగు వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్‌పిఓ అధ్యక్షురాలు తోట సరోజమ్మ, ఏపీఎంలు జయంతి, రమణప్ప, నరసింహ, సీసీలు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత.. ప్రమాదాలపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ సమీక్ష

శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లాఎస్పీసతీష్ కుమార్ లు రహదారి భద్రత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రవాణాధికారి కరుణసాగర్ రెడ్డి,నేషనల్ హైవే ఇంజినీర్లు, ఆర్ అండ్బి ఎస్ ఈ సంజీవయ్య పాల్గొన్నారు. నేషనల్ హైవే44 పై పాపిరెడ్డి పల్లి, గుడిపల్లి వద్ద లైటింగ్ పెంచాలని ఎన్ హెచ్ ఐ ఏ వారిని ఆదేశించారు. కియా ఫ్యాక్టరీ వద్ద పెద్ద కంటైనర్ ట్రక్కులు రోడ్లపై అడ్డంగా ఆపివేయకుండా



చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించారు.నేషనల్ హైవే పై గల దాబా వద్ద వాహనాలకు పార్కింగ్ సదుపాయం కల్పిం చాలి,తాడిమర్రి, ధర్మవరం స్టేట్ హైవే ను తనిఖీ చేసి అవసరమైన రహదారి భద్రత చర్యలు తీసుకోవలసిందిగా ఎస్.ఈ ఆర్ బి ని ఆదేశించారు.పెనుకొండ, మడకశిర రహదారి నందు ముఖ్యంగా గౌడిగణిపల్లి గౌరీపురం వద్ద తగు చర్యలు తీసుకున్నారు.హిందూపురం-మడకశిర రహ దారి నందు సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు.తదుపరి ప్రజలు అందరూ విధిగా రహదారి భద్రత నియమాలు పాటించి ప్రమాదాలు నివారణకు సహకరించాలని సూచించారు.





# అష్యూరెన్స్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని

**శాంతిభద్రతలు, జలవనరుల శాఖపై సమీక్షించిన కమిటీ**

కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : అమరావతి రాజధానిలోని అసెంబ్లీ మీటింగ్ హాలు నందు నేడు అష్యూరెన్స్ కమిటీ చైర్మన్ కామినేని శ్రీనివాస్, కమిటీ సభ్యులు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, ఇతర కమిటీ సభ్యులతో కలసి శాంతిభద్రతలు మరియు జల వనరుల శాఖ ప్రధాన కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో తీసుకుంటున్న చర్యలు, ముందు ముందు ఎక్కడా కూడా శాంతి భద్రతల విషయంలో ఇబ్బందులు లేకుండా చూడాలని, అలాగే రాష్ట్రంలో పెద్ద ఎత్తున చేపడుతున్న నీటి ప్రాజెక్టు, రాష్ట్ర జీవనాడి పోలవరం విషయంలో మరింత వేగంగా పనులు చేపట్టి సాగు తాగు నీరు అందించి రాష్ట్ర ప్రజలకు అందించాలనే లక్ష్యాన్ని గుర్తుంచుకుని ముందడుగు వేయాలని ఆయాశాఖల ముఖ్య కార్యదర్శులకు దిశా నిర్దేశం చేశారు.







# అభివృద్ధిలో తాడిపత్రి మున్సిపాలిటీ భేష్

**మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డిని అభినందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

**మంత్రి నారా లోకేష్, ఇతర మంత్రుల దృష్టికి అభివృద్ధి పనులు వివరించిన జెసి ప్రభాకర్ రెడ్డి**

తాడిపత్రి,మేజర్ న్యూస్: తాడిపత్రి మున్సిపాలిటీలో చేపడుతున్న అభివృద్ధి పనులు భేష్ అని, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డినీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించారు. తాడిపత్రి మున్సిపాలిటీలో చేపడుతున్న అభివృద్ధి పనులను చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి శుక్రవారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఇతర మంత్రులను కలిసి వివరించారు. ఈ సందర్భంగా తాడిపత్రి మున్సిపాలిటీలో ఇటీవల ప్రారంభించిన సోలార్ ప్లాంట్ వలన దాదాపు రూ. 22 లక్షలు విద్యుత్ బిల్లు ఆదా అవుతుందని ముఖ్యమంత్రికి వివరించారు. హిందూ స్మశానవాటికలో చేస్తున్న అభివృద్ధి పనులు, నూతనంగా ఏర్పాటు చేయనున్న షాపింగ్ కాంప్లెక్స్ గురించి విశదీకరించి చెప్పారు. మున్సిపాలిటీలోజరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ఒక నమూనాను కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ "నీ మునిసిపాలిటీ భేష్ ప్రభాకర్" అంటూ జెసి ప్రభాకర్ రెడ్డిని అభినందించారు. అనంతరం దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కలిసి పప్పూరు శ్రీ ఆశ్వర్థ నారాయణ స్వామి ఆలయ అభివృద్ధి కోసం రూ. 2 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని విన్నపించగా త్వరలో మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారని జేసీ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో న్యాయశాఖ మంత్రి ఎన్ ఎండి ఫారూఖ్ , దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ , ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావులను కలసి ముచ్చటించి.. పలు అంశాలపై చర్చించారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116



# నిధులు మరిగిపోకుండా సకాలంలో వినియోగించుకోండి..

పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు మంజూరైన నిధులు మరిగిపోకుండా సకాలంలో వినియోగించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫైరోజా బేగం పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లాలోని వైద్యాధికారులు, సీనియర్ అసిస్టెంట్ లతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి మంజూరైన అన్ని రకాల నిధులను సకాలంలో వినియోగించుకోవాలని సూచించారు. వివిధ రకాలుగా ఖర్చు చేసిన బిల్లులను మార్చి 5వ తేదీలోపు సంబంధిత ట్రెజరీలో సబ్మిట్ చేయాలని, మార్చి 9వ తేదీ లోపు అన్ని బిల్లులు సంబంధిత సబ్ ట్రెజరీ నందు ఆమోదింప చేసుకోవాలని సూచించారు. మార్చి 9 తర్వాత ఎలాంటి బిల్లులు ప్రభుత్వం నుంచి మన శాఖ ద్వారా ఆమోదించడం జరగదన్నారు. సమావేశంలో డిఐఓ సురేష్ బాబు, డిపిఎమ్ఓ, ఎన్సీడీ పీఓ, డిప్యూటీ డెమో, పలువురు వైద్యాధికారులు, సీనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# కనకదుర్గ దేవి మాతను దర్శించుకున్న ఎమ్మెల్యే

▸▸ మొదటి పేజీ తరువాయి

చెందేందుకు దేవి మాత ఆశీస్సు లు నాపై మా ప్రజలపై ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. ప్రకృతి సహకరించి సకాలంలో వర్షాలు కురిసి రైతులు వేసిన ప్రతి పంట రైతుకు అందే విధంగా అమ్మవారు దీవెనలు ఉండాలని ఎమ్మెల్యే సురేంద్రబాబు దేవి మాతను వేడుకున్నట్లు సూర్య మేజర్ న్యూస్ తో పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే పరిటాల సునీత కృషితో రైతుల హర్షం



**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ :** రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల్లోని 50 చెరువులను నింపేందుకు హంద్రీనీవా కాలువను పీఏబీఆర తో అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించడంపై రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోంది. శుక్రవారం ధర్మవరం టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గం క్లస్టర్ ఇన్‌ఛార్జ్ చింతలపల్లి మహేష్ చౌదరి ,ఏపీ సీడ్స్ డైరెక్టర్ కమతం కాటమయ్య, మాట్లాడుతూ గతంలో పీఏబీఆర్ కాలువ ద్వారా కేవలం 30 శాతం నీరు మాత్రమే అందేదని, దీనివల్ల ఉద్యానవన రైతులు ఇబ్బందులు పడేవారని ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యను గుర్తించిన ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్, అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి అనుసంధాన ప్రణాళిక సిద్ధం చేయించారు. ఎమ్మెల్యే పరిటాల సునీత ఈ ప్రణాళికను అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి మరియు సాగునీటి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్లడంతో, సీఎం సానుకూలంగా స్పందించి వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. దశాబ్దాల నాటి సాగునీటి కల నెరవేరుస్తున్న నాయకత్వానికి ఈ సందర్భంగా రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దూదేకుల ఫెడరేషన్ డైరక్టర్ రాళ్లపల్లి షరీఫ్, మద్దిలేటి,కేశగాళ్ల శ్రీనివాసులు, కొండారెడ్డి, కన్వీనర్ నారాయణరెడ్డి సుబ్బారాయుడు,విజయ్ చౌదరి అమర సుధాకర్, రేనాటి శ్రీనివాసులు,తదితర నేతలు పాల్గొన్నారు.

# ఘనంగా తెదేపా నాయకులు ధర్మవరపు మురళి జన్మదిన వేడుకలు



**రాప్తాడు మేజర్ న్యూస్ :** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సోదరులు మండల తెదేపా ఇన్చార్జ్ ధర్మవరపు మురళి జన్మదిన వేడుకలను తెదేపా నాయకులు కార్యకర్తలు శుక్రవారం అనంతపురం నగరంలో ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు . మండల కన్వీనర్ పంపు కొండప్ప ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో తెదేపా నాయకులు పుష్పగుచ్చాలు అందజేసి భారీగా కేకు కట్ చేసి ధర్మవరపు మురళి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు . అదేవిధంగా ,శ్రేయోభిలాషులు అభిమానులు , పార్టీ కార్యకర్తలు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మరోరు గోపాల్ , సర్పంచులు సీనయ్య, ఉజ్జినప్ప, నరేష్ , తిరుపాల్ ,ఎంపీటీసీ జాఫర్ తెదేపా నాయకులు గంగలకుంట రమణ , కిష్ట , ఇంద్ర , నరేంద్ర , డిష్ వెంకట్ రాముడు , సాకె జయరాముడు , కేశవ , ప్రతాప్ , మధు , వెంకీ తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాష్ట్ర వ్యాప్తంగా చలో విజయవాడ జేఏసీ పిలుపు

గుడిబండ మేజర్ న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా మార్చ్ 6 న చలో విజయవాడ కార్యక్రమం సంబంధించి..ఈరోజు గుడిబండ మండలం నందు ఎం ఈ ఓ 1 నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో సి ఆర్ ఎం టి అంబరీష్ బాబు, తిప్పేస్వామి, బుడన్ సాబ్, గురుషాంతమ్మ, పి ఈ టి అజారుద్దీన్, ఐ ఈ ఆర్ టి సరస్వతి, మండల కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాస్ , ఎం ఐ ఆర్ ఆనంద్, మెసెంజర్ గంగాధర్ ఇతర కాంట్రాక్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఓబీసీ మోర్చా మండల నూతనకమిటీ ఎన్నిక

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో ఆదివారం బిజెపి ఓబీసీమోర్చా మండల నూతన కమిటీ ఎన్నిక నిర్వహించనున్నట్లు బిజెపి ఓబీసీ మోర్చారాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షులు, బిజెపి నాయకులు, ఓబీసీ మోర్చా నాయకులు హాజరు కానున్నట్లు ఎంపీపీ తెలిపారు. బిజెపి పార్టీ లక్ష్యసాధన, ఆశయాల సాధన, పార్టీ పటిష్టత, ఓబీసీల సమస్యల పరిష్కారం, పురోభివృద్ధికి నిస్వార్థంగా కృషిచేసి వారిని పెద్దల సహాయ సహకారాలతో ఎన్నిక చేయడం జరుగుతుందని తెలిపారు.



# ధర్మవరంలో ప్రజా సమస్యలపై తక్షణ స్పందన

డ్రైనేజ్ కాలువ వల్ల తీవ్ర ఇబ్బందులు ఫీల్డ్ స్థాయిలో పరిశీలించిన హరీష్ బాబు

**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ తక్షణ చర్యలు తీసుకోవడం జరుగు తోందని మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో, ధర్మవరం పట్టణం 28వ వార్డు ఏల్-3 కాలనీలో నూతనంగా నిర్మించిన డ్రైనేజ్ కాలువపై స్థానిక ప్రజలు వ్యక్తం చేసిన సమస్యలపై వెంటనే స్పందన లభించింది. ఏల్-3 కాలనీలో నిర్మించిన డ్రైనేజ్ కాలువకు పైకప్పులు వేయకపోవడం, అలాగే కాలువ చుట్టూ గ్రావెల్ పరచకపోవడం వల్ల పరిసర ప్రాంతాల ప్రజలు తమ ఇళ్లకు వెళ్లేందుకు కాలువను దాటడం కష్టంగా మారి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ సమస్యపై వచ్చిన వినతులను మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయం అత్యంత పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుదన్నారు. ఈ నేపథ్యంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు స్వయంగా స్పందించి, శుక్రవారం ధర్మవరం మున్సిపల్ డీ.ఈ వీరేష్‌తో కలిసి సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని సమగ్రంగా పరిశీలించారు. కాలువ నిర్మాణం కారణంగా ప్రజలకు కలుగుతున్న అసౌకర్యాన్ని ప్రత్యక్షంగా గమనించి,



సమస్యను అత్యవసరంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని అధికారులకు సూచించారు. ఈ డ్రైనేజ్ కాలువపై భద్రతతో కూడిన పైకప్పులు ఏర్పాటు చేయడం మరియు కాలువ చుట్టూ గ్రావెల్ పరచడం వంటి పనులను అత్యవసర ప్రాధాన్యతతో చేపట్టి రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని, స్థానిక ప్రజల భద్రత మరియు సౌకర్యం కోసం తక్షణ చర్యలు కొనసాగుతాయని ఈ సందర్భంగా హరీష్ బాబు తెలిపారు.

# సంపూర్ణ అక్షరాస్యత సాధనకు అక్షర ఆంధ్ర కార్యక్రమం

## మండల ప్రత్యేక అధికారి జనార్దన్ రావు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యత సాధనకు ప్రభుత్వం అక్షరఆంధ్ర కార్యక్రమాన్నిచేపట్టిందని మండల ప్రత్యేక అధికారి జనార్దన్ రావు తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉల్లాస్ అక్షరఆంధ్ర కార్యక్రమం గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జనార్దన్ రావు మాట్లాడుతూ విద్యద్వారానే అభివృద్ధి సాధ్యమని, సంపూర్ణ అక్షరాస్యతతో సమాజ పురోభివృద్ధి సాధ్యమని లక్ష్యంతో ప్రభుత్వం అక్షర కార్యక్రమాన్నిచేపట్టిందన్నారు. పేదరికం, నిరక్షరాస్యత, విద్య అవశ్య కతను గుర్తించలేక పోవడం, తాత్కాలిక జీవనోపాధి నిమిత్తం పాఠశాలలకు దూరంగా ఉన్నవారికి ఈ కార్యక్రమం ద్వారా అక్షరాస్యత అందివ్వడం జరుగుతుంద న్నారు. ఇందులో భాగంగా 15 సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్యలకు పొదుపు సంఘాలలోని మహిళలకు, జాతీయ ఉపాధి హామీ పథకంలోని వ్యవసాయ కూలీలను అక్షరాస్యులుగా చేయడానికి గ్రామాల్లోని పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, కమ్యూనిటీ హాల్లో ప్రతిరోజు ఎంపిక చేయబడిన వాలంటీర్ల ద్వారా విద్యాభ్యాసం చేయించడం జరుగుతుందన్నారు. మండల వ్యాప్తంగా గల పొదుపు సంఘాలు, ఉపాధి హామీ పథకంలోని 1923 మందికి 238 మంది వాలం టీర్ల ద్వారా అక్షరాస్యత నేర్పుతున్నట్లు వారు తెలిపారు. ఈ కేంద్రాలలోని వయోజనులకు నాలుగో తేదీన ప్రాథమిక పరీక్ష, 15వ తేదీన ఫైనల్ పరీక్షలు నిర్వ హించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శకుంతల, ఎంఈఓలు రమణప్ప, వెంకటాచలపతి, ఏపీఎం హేమలత, ఏపీవో, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# క్రమశిక్షణ ఐక్యత పరోపకారమే ఎన్‌సీసీ ధ్యేయం

## విద్యార్థులకు దుస్తులు పంపిణీ

### -స్వయంగా అందజేసిన చేనేత టిడిపి ప్రముఖులు సందారాఘవ

**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** ప్రతి విద్యార్థిలో క్రమశిక్షణ ఐక్యత సేవా భావాన్ని తీసుకురావడమే ఎన్సిసి ప్రధాన ఉద్దేశం అని అందుకు ప్రతి ఒక్కరూ ఆ దిశగా పయనించాలని ధర్మవరానికి చెందిన ప్రముఖ చేనేత టిడిపి నాయకుడు సందా రాఘవ పేర్కొన్నారు. శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ధర్మవరం ఎన్సిసి శాఖ అందజేసిన యూనిఫామ్ ను ఎన్సిసి క్యాడట్స్ కి అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన నిర్వహించారు. సందా రాఘవ మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్ సీ సీ ఉద్దేశాన్ని వివరిస్తూ ప్రతి విద్యార్థి







క్రమశిక్షణ ఐక్యత భావంతో ఉండాలని సేవా భావాన్ని అలవర్చుకోవాలని, పర్యావరణ పరిరక్షణ, లౌకిక దృక్పథం, ఉత్తమ పౌరులుగా ఏర్పాటుకు ఎన్ సీ సీ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఎన్సిసి విద్యార్థులు మరింత దేశం కోసం పోరాడటానికి తమ వంతు సహాయం ఎప్పుడూ ఉంటుందన్నారు. ఎన్ సీ సీ కేర్ టేకర్ ఆఫీసర్ (సీటీ ఓ) వి నాగేంద్ర మాట్లాడుతూ గత 40 సంవత్సరాల క్రితం ఏం సీ సీ శాఖ ఉన్న ఈ పాఠశాలలో తిరిగి ఏం సీ సీ శాఖను ఏర్పరచడానికి నిరంతర కృషి చేసి 25 -26 విద్యా సంవత్సరం అక్టోబర్ న 50 మంది విద్యార్థులతో ఎన్సిసి ట్రూప్ ను ఎన్ సీ సీ ఆఫీసర్స్ ద్వారా ఎంపిక చేయబడి ప్రారంభించడం నా బాధ్యతగా తలంచుతున్నానన్నారు. ఐక్యత క్రమశిక్షణ మూల సిద్ధాంతాలు వీటిని విద్యార్థులలో రూపొందించుటకు భవిష్యత్తులో ద్వితీయ శ్రేణి ఆర్మీగా తీర్చిదిద్దుటకు అవకాశం కల్పించిన ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సహకారాన్ని తీసుకొని ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్తగా పండిత్ వేణుగోపాలచార్యులు పాల్గొని ఎన్సిసి యొక్క భావాలను ప్రతి విద్యార్థి తెలుసుకుంటే మంచి లక్షణాలు అలవర్చుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జింకా పురుషోత్తం ఉపాధ్యాయులు నాగరాజు లలితమ్మ నాగేంద్ర రామాంజనేయులు శ్రీనివాసులు పద్మావతి, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందించిన కాటప్పగారి రామలింగారెడ్డి

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** బాపట్ల జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ టోర్నమెంట్ లో అత్యంత ప్రతిభ కనబరిచి, ఏప్రిల్ నెలలో బీహార్ లో జరిగే సబ్ జూనియర్ షూటింగ్ బాల్ జాతీయ స్థాయి టోర్నమెంట్ కు సెలెక్ట్ అయిన శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండలం సిద్దారంపురం జిల్లా పరిషత్ హైస్కూల్ క్రీడాకారుడికి అభిలాష్ కి, ఏపీ లో జరిగే సౌత్ జోన్ టోర్నమెంట్ కు సెలెక్ట్ అయిన సిద్ధరాంపురం జిల్లాపరిషత్ హైస్కూల్ విద్యార్థిని కి అంజలి కి టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి



కాటప్పగారి రామలింగారెడ్డి శుక్రవారం రూ. 10, 000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు . తల్లిదండ్రులు ఎవరు లేకున్నా ఇంత స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని అంజలి కీ భవిష్యత్తులో చదువులకి సంబంధించి మరియు అన్నివిధాలుగా అండగా ఉంటాననీ ఆయన తెలిపారు.

## సాకే వినయ్‌పై ఐసిడిఎస్ పీడీ అసత్య ఆరోపణలు ఖండిస్తున్నాం

**ఐసీడీఎస్ అవినీతిని కప్పిపుచ్చే అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి**

**బీఎస్పీ జిల్లా ఇన్చార్జ్ సుబ్బరాయుడు డిమాండ్**



**హిందూపురం మేజర్ న్యూస్:** ధర్మవరం బీఎస్పి నియోజకవర్గ ఇన్చార్జ్ సాకే వినయ్ కుమార్ పై ఐసిడిఎస్ జిల్లా ఉన్నతాధికారిని తమ అవినీతిని కప్పి పుచ్చుకోవడానికి అసత్య ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పార్టీ జిల్లా ఇన్చార్జి సుబ్బరాయుడు పేర్కొన్నారు. శుక్రవారం హిందూపురంలో విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, బహుజన్ సమాజ్ పార్టీ ఎప్పుడూ పేదల పక్షాన నిలబడుతుందన్నారు. ఎక్కడైనా సరే అన్యాయం మరియు అవినీతి పై ప్రశ్నించే పార్టీ అని స్పష్టం చేశారు. ఇదే క్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సాకే వినయ్ కుమార్ ఐసీడీఎస్ శాఖలో పీడీ ప్రమీల పై జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఆధారాలతో ఫిర్యాదులు సమర్పిస్తూ పోరాటం చేస్తున్నారని తెలిపారు. అయితే విచారణ పేరుతో కార్యాలయానికి పిలిపించి, దొంగగా ఫోటోలు తీసి, అనంతరం పీజీఆర్ఎస్ ఫిర్యాదును తప్పుడు సమాచారంతో మూసివేయడం అత్యంత దుర్మార్గమని పేర్కొన్నారు. గ్రీవెన్స్ విజిట్ చేయాల్సింది అధికారులు అయినప్పటికీ, వినయ్ కుమార్ వెళ్లినట్లు రికార్డులు, బిల్లులు, వోచర్లు పరిశీలించినట్లు చూపించడం మోసపూరిత చర్య అని తెలిపారు. అధికారులు చేయాల్సిన పనులను వినయ్ చేసినట్లు చూపించడం కేవలం పరిపాలనా తప్పిదం మాత్రమే కాకుండా భారతీయ న్యాయసంహిత చట్ట ప్రకారం మోసం (చీటింగ్ ), తప్పుడు రికార్డుల సృష్టి ( ఫోర్జరీ ), ప్రభుత్వ విధుల్లో అవకతవకలు వంటి క్రిమినల్ నేరాల పరిధిలోకి వస్తుందని పేర్కొన్నారు. అలాగే ప్రజా సేవకులు అధికార దుర్వినియోగం చేయడం ప్రెవేన్షన్ అఫ్ కరప్షన్ యాక్ట్ , 1988 ఉల్లంఘన కింద పరిగణించబడుతుందని తెలిపారు. ఫిర్యాదుదారుడి అనుమతి లేకుండా ఫిర్యాదును ఉపసంహరించుకున్నట్లు నమోదు చేయడం సమాచార హక్కు మరియు పరిపాలనా పారదర్శకత సూత్రాలకు వ్యతిరేకమని పేర్కొన్నారు. వినయ్ కుమార్‌పై చేసిన అసత్య ఆరోపణలకు సంబంధిత అధికారులు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ వెంటనే స్పందించి తప్పుడు రికార్డులు సృష్టించిన అధికారులపై బి.ఎన్.ఎస్ సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడంతో పాటు అవినీతికి పాల్పడిన పీడీ ప్రమీలను సస్పెండ్ చేయాలని, ఆర్జెడి స్థాయి విచారణను స్వతంత్రంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కూడా దీనిపై స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకత్వం ఈ అంశాన్ని అత్యంత సీరియస్‌గా పరిగణిస్తున్నందున వెంటనే చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమానికి దిగాల్సి వస్తుందని హెచ్చరించారు.

## బాల్య వివాహాల నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలి..

పుట్టపర్తి. మేజర్ న్యూస్:- శ్రీ సత్య సాయి జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలని కలెక్టర్ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తి ఎంపీడీవో కార్యాలయం నందు జిల్లా బాలల పరిరక్షణ విభాగం ద్వారా బాల్య వివాహాల నిరోధక చట్టం 2006, బాల్య వివాహాల నియమ నిబంధనలు 2019 జిల్లాలోని పురోహితులకు, పాస్టర్లు, ముస్లిం కాజాలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో బాల్య వివాహాలు ఎక్కువగా నమోదు అవుతున్న జిల్లాలో సత్యసాయి జిల్లా ఒకటి అని, యువత లో ఎక్కువగా గర్భవతులుగా నమోదు అవుతున్నారన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయని, పాఠశాలలు, కమ్యూనిటీ లెవెల్ లో విరివిగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. వివాహాలు చేసే సమయంలో మీ పాత్ర కీలకంగా ఉంటుందని, పెళ్లి సమయంలో వధూవరుల వయసును ప్రామాణికంగా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. 18 సంవత్సరాల లోపు యువతులకు వివాహం చేయడం వల్ల కాన్పు సమయంలో జరిగే అనర్థాలను తెలియజేయాల్సి ఉంటుందన్నారు. అనంతరం వివాహాల నిరోధక చట్టం కు సంబంధించి గోడపత్రికను పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ తో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ ప్రమీల, డిసిపిఓ మహేష్, ప్రొటెక్షన్ ఆఫీసర్లు నాగలక్ష్మి, మురళీధర్, సిఐఎఫ్ కోఆర్డినేటర్ కొండప్ప, జిల్లా బాలల పరిరక్షణ సిబ్బంది వనజాక్షి తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా పక్క రాష్ట్రాలకు కట్టెల తరలింపు

**చిలమత్తూరు మండలంలో అటవీ సంపదకు ముప్పు**

**చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు**

**చిలమత్తూరు రూరల్ మేజర్ న్యూస్:** చిలమత్తూరు మండలం పరిధిలో అక్రమంగా కట్టెలను పక్క రాష్ట్రాలకు తరలిస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని కొందరు వ్యాపారస్తులు వృక్షాలను విచక్షణారహితంగా నరికివేసి రాత్రివేళల్లో లారీల ట్రాక్టర్లు ద్వారా కట్టెలను తరలిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామాల సమీపంలోని పొదలు, చెట్లు, చిన్న అటవీ ప్రాంతాలు రోజురోజుకూ తగ్గిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని చోట్ల ప్రభుత్వ అనుమతులు లేకుండానే చెట్లను నరికి, తక్కువ ధరలకు కొనుగోలు చేసి అధిక లాభాల కోసం పక్క రాష్ట్రాలకు అమ్ముతున్నట్లు సమాచారం. స్థానికుల ప్రకారం, ఈ అక్రమ రవాణా వ్యవహారంపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ, స్పష్టమైన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం కనిపిస్తున్నదని ఆరోపిస్తున్నారు. రాత్రివేళల్లో చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు సడలింపుగా ఉండటంతో అక్రమ రవాణా సులభమవుతోందని అంటున్నారు. పర్యావరణ పరిరక్షణ నిపుణులు చెబుతున్నదేమిటంటే, ఇలా నిర్బంధం లేకుండా వృక్షాలను నరికివేస్తే భవిష్యత్తులో వర్షపాతం తగ్గడం, భూగర్భజలాలు పడిపోవడం, వాతావరణ మార్పులు వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో, అటవీ శాఖ మరియు రెవెన్యూ అధికారులు సంయుక్తంగా ప్రత్యేక దాడులు నిర్వహించి అక్రమంగా కట్టెలు తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని నామవాస్తుకే అధికారులు సూచిస్తున్నారు అని వ్యక్తం అవుతుందని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు ఏది ఏమైనా స్పందించి పక్క రాష్ట్రాలకు తరలిస్తున్న కట్టల వ్యాపారస్తు గుర్తించి కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## ఆధునిక కమ్యూనికేషన్ సాంకేతికతలపై పివికెకెలో శిక్షణా శిబిరం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** పీవీకేకే ఐటీ , ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మైక్రోవేవ్ మరియు ఆప్టికల్ కమ్యూనికేషన్ ల్యాబ్ అంశంపై ప్రత్యేక వర్క్‌షాప్‌ను గురువారం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి బెంగళూరుకు చెందిన టెక్ని ల్యాబ్ ఇన్స్టుమెంట్స్ (టెక్ని ల్యాబ్ ఇంస్ట్రుమెంట్) సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్, ప్రముఖ ఆర్ ఎఫ్, మైక్రోవేవ్ నిపుణులు జె. రవి కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాడార్, క్షిపణి వ్యవస్థల అభివృద్ధిలో విశేష అనుభవం కలిగిన ఆయన, మైక్రోవేవ్ భాగాలు, ఆర్ ఎఫ్ కొలత సాంకేతికతలు, ఆప్టికల్ ఫైబర్ కమ్యూనికేషన్ వ్యవస్థలపై సమగ్ర వివరణ అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. బండి రమేష్ బాబు మాట్లాడుతూ.. ఈ వర్క్‌షాప్ మూడవ సంవత్సరం బీ.టెక్ విద్యార్థులు, అధ్యాపకులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందన్నారు. ప్రయోగశాల పాఠ్యాంశాలను పరిశ్రమల అవసరాలతో అనుసంధానిస్తూ, రక్షణ, అంతరిక్ష, టెలికమ్యూనికేషన్ రంగాల్లో మైక్రోవేవ్, ఆప్టికల్ సాంకేతికతల ప్రాధాన్యతను వివరించారని తెలిపారు. కళాశాల చైర్మన్ డా.కిషోర్ పల్లె మాట్లాడుతూ.. ఇలాంటి సాంకేతిక శిక్షణా కార్యక్రమాలు విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపరచడమే కాకుండా, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా వారిని తీర్చిదిద్దుతాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడం ద్వారా విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడగల సామర్థ్యాన్ని సంపాదిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమం కళాశాల ఏఓ డా. కె. మనోహర్ రెడ్డి, ఈసీఈ విభాగాధిపతి, వైస్ ప్రిన్సిపాల్ డా. పి. దీప్తి జోర్దానా ఆధ్వర్యంలో నిర్వహించబడింది. వర్క్‌షాప్ సమన్వయకర్తలుగా ఎస్. రవికుమార్, ఎస్. రాఘవేంద్ర స్వామి వ్యవహరించారు.




## నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన వైయస్సార్సీపి సమన్వయకర్త ఈరలక్కప్ప, నాయకులు.

**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని ఆదిరెడ్డి పాళ్యం లో శుక్రవారం పాత్రికేయులు గోవిందప్ప నూతన గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ శుభ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా పాత్రికేయులు గోవిందప్ప కు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి, జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ టి.డి పల్లి రంగనాథ్, తాలూకా క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు నరసింహ, పట్టణ కార్యదర్శి నరసింహప్ప, హారే సముద్రం వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, పట్టణ వైసీపీ నాయకులు ఎస్.బాబు, బులసముద్రం ఓబులేష్, నాయకులు హాజరయ్యారు.



# అనంత ఎమ్మెల్యే అనుచరుల దౌర్జన్యాలపై కలెక్టరేట్ ముట్టడి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ హెచ్చరిక

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే మరియు ఆయన అనుచరులపై భూదందాలు, భూ అక్రమాలు, అవినీతి ఆరోపణల నేపథ్యంలో బాధితులతో కలిసి మార్చి చివరిలో కలెక్టరేట్ ముట్టడి చేపట్టనున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి. జగదీష్ ప్రకటించారు. శుక్రవారం సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధికార పార్టీ నాయకుల అండదండలతో నగరంలో భూములు, ఇళ్ల స్థలాలు కబ్జా చేస్తున్నారని తీవ్రంగా ఆరోపించారు. సామాన్య ప్రజలు తమ భూములు, ప్లాట్లు అక్రమంగా ఆక్రమించబడుతున్నాయని, డబ్బులు వసూలు చేయడానికి బెదిరింపులు ఎదుర్కొంటున్నారని పలువురు బాధితులు సిపిఐని ఆశ్రయిస్తున్నారని తెలిపారు. గతంలో పాపంపేట, గుత్తి ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలపై స్థానిక ఎమ్మెల్యేలు చర్యలు తీసుకుని కబ్జాలను అడ్డుకున్నప్పటికీ అనంతపురంలో మాత్రం పరిస్థితి అదుపులోకి రాలేదని విమర్శించారు.

నగరంలో టౌన్ ప్లానింగ్, మున్సిపల్ కార్యాలయం, పోలీస్, మైనింగ్ తదితర ప్రభుత్వ శాఖల్లో ఎమ్మెల్యే పేరు చెప్పుకొని నెలవారీ మామూళ్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ పరిస్థితిని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం చేయాలని డిమాండు చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలనపై ప్రకటించిన లక్ష్యం అమలు కాలేదని, పట్టణం నుంచి గ్రామాల వరకు గంజాయి, బెల్ట్ షాపులు, జూదం పెరిగిపోవడం యువత భవిష్యత్తును దెబ్బతీస్తోందని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రజాప్రతినిధులు అక్రమాలకు పాల్పడితే ప్రజలు సహించరని హెచ్చరించారు. ఇదే సమయంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచ్ స్థానాలకు పోటీ చేసేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సూచించారు. విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.జాఫర్, జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి, జిల్లా సహాయ కార్యదర్శులు చిరుతల మల్లికార్జున, జె.రాజారెడ్డి పాల్గొన్నారు.





## ఘనంగా స్వర్గీయ చౌళూరు రామక్రిష్ణరెడ్డి జయంతి...

**హిందూపురం రూరల్ మేజర్ న్యూస్:** హిందూపురం మండలం చౌళూరు గ్రామంలో శుక్రవారం స్వర్గీయ చౌళూరు రామక్రిష్ణ రెడ్డి 48 వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చౌళూరు గ్రామం నందు వారి సోదరి మధుమతి రెడ్డి మరియు కార్యకర్తలు పెద్దసంఖ్యలో విగ్రహానికి పూలమాల వేసి నివాళు అర్పించారు. ఇదే సందర్భంలో నాయకులు మాట్లాడుతూ రామక్రిష్ణరెడ్డి చేసిన మంచి పనులను గుర్తు చేసుకొని అటువంటి నాయకుడు మన మధ్య లేకపోవడం బాధాకరం అని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమములో తిమ్మారెడ్డి ,ఎంపీపీ రత్నమ్మ, వెంకటాపురం ఎంపీటీసీ కృష్ణవేణి,మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రంగనాథ్, బాబు రెడ్డి, ఓబుల్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజు, ఈరంపల్లి సుధాకర్ రెడ్డి, జంగాలపల్లి సోముశేఖర్ రెడ్డి, తూమకుంట చంద్ర, తిమ్మారెడ్డి, మల్లుగురు సుధాకర్ రెడ్డి, నాగరాజు, సంతెబిదనూరు రాజు ,లోకేష్ రెడ్డి, అది,బొమ్మణగారి శివ, మైలారప్ప,జూలప్ప మరియు రాము అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపితోనే అభివృద్ధి సాధ్యం

### మండల కన్వీనర్ రాజశేఖర్ బాబు



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలోని అభివృద్ధి సాధ్యమని మండల కన్వీనర్ రాజశేఖర్ బాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీసీ కాలనీయందు ఆరులక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ఆయన చేతుల మీదుగా పూజ కార్యక్రమం చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ నేతృత్వంలో అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయని పార్టీలకతీతంగా అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళ్తున్న ఘనత కూటమి ప్రభుత్వాన్నిదని, రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. అభివృద్ధికి కేరాఫ్ గాకూటమి ప్రభుత్వమని కొనియాడారు. కార్య క్రమంలో మాజీఎంపీపీ మహబూబ్, గ్రామకమిటీ కన్వీనర్ నరసింహారెడ్డి, తలారి చలపతి, సినీ సుభాన్, మునాఫ్, హరికృష్ణ, సుభాన్, వేమయ్య, వెంకట కృష్ణులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వక్కలిగ సంఘం డైరెక్టర్ల ఎంపిక సమావేశంకు తరలిరండి

### వక్కలిగ సంఘం సభ్యుడు కెంకెర భరత్ రెడ్డి

**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక సిరా రోడ్డు లో ఉన్నటువంటి శ్రీ సాయి విద్యానికేతన్ ప్రైవేట్ పాఠశాల ఆవరణంలో మధ్యాహ్నం 2 గంటల సమయానికి కుంచిటి వక్కలిగ కుల బాంధవుల సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఒక్కలిగ సంఘం సభ్యుడు కెంకెర శివన్న కుమారుడు భరత్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ గత ఫిబ్రవరి 22వ తేదీన మడకశిర బేగార్లపల్లి నూతన కుంచిటి ఒక్కలిగ సంఘం భవనము నందు ఏర్పాటుచేసిన ఒక్కలిగా సంఘ సమీక్ష సమావేశం నందు హాజరైన పెద్దలు పిలుపు మేరకు రాబోవు వారం రోజుల్లో మీ మండలంలోని మీ సమక్షంలో డైరెక్టర్లను ఎంపిక చేసుకుని రావాలి అన్న తీర్మానానికి కట్టుబడి మండలంలోని ఒక్కలిగుల కుల బాంధవుల సమావేశం నేడు శనివారం శ్రీ సాయి విద్యానికేతన్ ప్రైవేట్ పాఠశాల ఆవరణం నందు కుల బాంధవ పెద్దలు తీర్మానం చేశారని వారి పిలుపుకు గౌరవప్రదంగా నడుచుకుంటూ మండలంలోని ప్రతి ఒక్క ఒక్కలిగా కుల బాంధవులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసి డైరెక్టర్లను మండలం నుంచి నియోజకవర్గస్థాయి ఒక్కలిగుల సంఘం అధ్యక్షున్ని ఎన్నుకోవడానికి అందరూ సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు హాజరుకావాలని భరత్ రెడ్డి కోరారు. ఈ సమావేశంలో డైరెక్టర్లను ఎంపిక చేయడం జరుగుతుంది. తద్వారా అందరు విచ్చేసి డైరెక్టర్లను ఎంపిక చేయవలసిందిగా విన్నవించారు.



## నేషనల్ ఆస్ట్రానమీ సైన్స్ ఒలంపియాడ్ ఎగ్జామ్‌లో భాష్యం విద్యార్థుల విజయ దుందుభి..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం హౌసింగ్ బోర్డు భాష్యం పాఠశాల విద్యార్థుల జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్, అనంతపురం పట్టణ డిఎస్పి,వి.శ్రీనివాసరావు విద్యార్థులను అభినందించారు. భాష్యం విద్యాసంస్థల విద్యార్థులతో ఎస్పీ జగదీష్ సరదాగా కాసేపు ముచ్చటించారు. విద్యార్థులను వారు సాధించిన ర్యాంకులను తెలుసుకొని ప్రత్యేకంగా అభినందించారు. భాష్యం స్కూల్ విద్యార్థులకు జాతీయస్థాయి లో 100లోపు 11 ర్యాంకులు1000 లోపు 16 ర్యాంకులు సాధించడం చాలా గర్వంగా ఉందని అన్నారు . హాసిని జాతీయ స్థాయి ర్యాంకు 74 స్టేట్ ర్యాంక్ 10 క్రితిక్ సింహ జాతీయస్థాయి ర్యాంక్ 74 రాష్ట్రస్థాయి ర్యాంకు 10, ఎం.రూపిక జాతీయస్థాయి ర్యాంక్ రాష్ట్రస్థాయి 74 ర్యాంక్10 హర్షిత్ రెడ్డి జాతీయ స్థాయి ర్యాంక్ 134 రాష్ట్రస్థాయి ర్యాంక్ 21 గుణచరణ్ జాతీయస్థాయి ర్యాంక్ 134 రాష్ట్రస్థాయి 21 దర్శిని జాతీయస్థాయి ర్యాంక్ 134 రాష్ట్రస్థాయి ర్యాంక్ 21 వర్షిత్ జాతీయస్థాయి ర్యాంక్ 134 రాష్ట్రస్థాయి 21 జక్వాన్ జాతీయస్థాయి ర్యాంక్ 393 రాష్ట్రస్థాయి ర్యాంక్ 63 కృష్ణ చైతన్య జాతీయస్థాయి ర్యాంకు 393 రాష్ట్రస్థాయి ర్యాంక్ 63 యుక్తాభిరామ్ జాతీయస్థాయి ర్యాంక్ 681 రాష్ట్రస్థాయి ర్యాంకు 98 వేద వర్షిత జాతీయస్థాయి ర్యాంక్ 215 స్టేట్ ర్యాంక్ 67 బవేష్ జాతీయస్థాయి ర్యాంక్ 8 11 స్టేట్ ర్యాంక్ 259 హఫ్సా సుల్తానా జాతీయ స్థాయి ర్యాంక్ 1093 హర్షవర్ధ నేషనల్ ర్యాంక్ 367 స్టేట్ ర్యాంక్ 74. పూర్ణ శ్రీ జాతీయస్థాయి 1081 నేషనల్ ర్యాంకులు 100 లోపు 11 మందికి 1000 లోపు 16 మందికి రావడం చాలా గర్వంగా ఉందని విద్యార్థులు క్రమశిక్షణతో పట్టుదలతో చదివితే ఏదైనా సాధ్యమవుతుందని వారు విద్యార్థులను వెన్నుతట్టి ప్రోత్సహించారు.





# దైవానికే దైవం రైతు..

### - ప్రముఖ వైద్య నిపుణులు కోనంకి శ్రీధర్ చౌదరి

### - వైద్య శిబిరంలో కిక్కిరిసిన జల్లిపల్లి జనం



**అనంతపురం మేజర్ న్యూస్ :** అందరికీ అన్నం పెట్టే అన్నదాత దైవానికి దైవమని ప్రముఖ వైద్య నిపుణులు కోనంకి శ్రీధర్ చౌదరి అన్నారు. శుక్రవారం జల్లి పల్లి గ్రామ సచివాలయం వద్ద సుమన్ టీవీ, రైతు టీవీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. విశిష్ట అతిథులు గా హాజరైన డాక్టర్ కోనంకి శ్రీధర్ చౌదరి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. అందరికీ విద్య, వైద్యం అందినప్పుడే పల్లె సీమల్లో అభివృద్ధి సాధ్యమన్నారు. అన్నదాతల కష్టాలను గుర్తించిన రైతు టీవీ, సుమన్ టీవీ యాజమాన్యం ఉచిత వైద్య శిబిరం పేరుతో ఇంతటి బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉందన్నారు. అనంతపురం జిల్లాలో ఇవాళ జెల్లిపల్లి గ్రామంలో వైద్య శిబిరం తొలి అడుగు వేసింది అని ఇక ముందు జిల్లా అంతటా ఇక అన్ని గ్రామాల్లో ఇలాంటి వైద్య శిబిరాలు విరివిగా జరగాలని తాను ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇకనుంచి సామాన్యుల టీవీ గా పేరుందిన సుమన్ టీవీ ఏ గ్రామంలో వైద్య శిబిరాలు నిర్వహించినా తాను తప్పకుండా హాజరవుతానన్నారు. రైతు టీవీ ఇన్చార్జి ప్రభాకర్ మాట్లాడుతూ అన్నదాత ఆనందంగా ఉన్నప్పుడే సమాజం ప్రశాంతంగా ఉంటుందన్నారు. రైతులు ఆనందం కోసం వారి సమస్యల పరిష్కారం కోసం ఒక వేదికగా ఉండాలని ఉద్దేశంతోనే రైతు టీవీని జనం ముందుకు తెచ్చామన్నారు. బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఇకనుంచి ఏ గ్రామంలో ఏ రైతుకు కష్టం వచ్చినా వారికి అండ దండగా రైతు టీవి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జల్లిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రామ లక్ష్మమ్మ టీడీపీ నాయకులు చంద్ర,నాగరాజు, రాము, పెద్దిరాజు, ప్రవీణు, త్రిలోచనా లతో పాటు ఆశా వర్కర్లు సక్కుబాయి, రామ లక్ష్మి లు బాలసుబ్రమణ్యం, వీరశేఖర్ రెడ్డి, అంబన్న,రమ్య, కాస్తూరి, తేజ, ప్రభు, అరవింద్ లు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలి. ఏపీటీఎఫ్ డిమాండ్

### తహశీల్దార్ కు వినతి పత్రం అందించిన ఏపీటీఎఫ్ నాయకులు

**తాడిపత్రి,మేజర్ న్యూస్:** ఉపాధ్యాయుల అపరిస్కృత సమస్యల పరిష్కారం వెంటనే పరిష్కరించాలి అని ఏపీటీఎఫ్ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు శుక్రవారం జిల్లా కార్యదర్శి డేనియల్ అధ్యక్షతన తాడిపత్రి తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం సమస్యలపై తాడిపత్రి తహశీల్దార్ సోమశేఖర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు రఘురామిరెడ్డి మాట్లాడుతూ.. వేతన సవరణ కాలము ముగిసి 30 నెలలు గడుస్తున్నా ఇంకా 12 వ వేతన సవరణ గురించి కూటమి ప్రభుత్వం ఆలోచించక పోవడం శోచనీయం అన్నారు. ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించాలని అన్నారు. పిఆర్సి కమిషన్ వెంటనే నియమించాలి.




ఐ.ఆర్ ను 30% గా ప్రకటించాలి. పెండింగ్ లొ ఉన్న 4 డి.ఏ లు వెంటనే విడుదల చేయాలి. 2011 కంటే ముందు నియమించబడిన ఉపాధ్యాయులకు టెట్ ను రద్దు చేయాలని ప్రభుత్వంని డిమాండ్ చేశారు. అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శి డి.డేనియల్, ఎన్జీవో పట్టణ అధ్యక్షుడు వాసుమూర్తి మాట్లాడుతూ, ఈ.హెచ్.ఎస్ కింద అన్ని ఆసుపత్రులలో వైద్యం చేయాలి. అలాగే సి. పి.ఎస్ విధానాన్ని రద్దు చేయాలి. 2003 కంటే ముందు నియమించబడిన ఉపాధ్యాయ ఉద్యోగులకు పాత పెన్షన్ అమలు చేయాలి. ఏపీ.ఎం.ఎస్ టీచర్స్ కి సర్వీస్ రూల్స్ రూపొందించాలలి. కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమంటైం స్కేల్ ను వర్తింపచేయాలి. మునిసిపల్ ఉపాధ్యాయులకు పీ.ఎఫ్ సౌకర్యాన్ని వెంటనే కల్పించి ఖజానా శాఖల వద్ద సస్పెన్సు అకౌంట్ లో ఉన్న అమౌంట్ ని, ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ ఉన్న ఉపాధ్యాయుల ఖాతాల ఎందు జమ చేయుటకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ని డిమాండ్ చేశారు. మిగిలిన ఆర్థిక, ఆర్థికేతర డిమాండ్లు మరియు ఇతరములు పరిష్కరించని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడుతామని నిరసన ద్వారా ప్రభుత్వం ని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు రఘురామిరెడ్డి,జిల్లా కార్యదర్శి డేనియల్ ,పట్టణ,మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్సులు,జయచంద్ర,కిషోర్, రామాంజనేయులు,ఓబయ్య, రవి శంకర్,రాజశేఖర్,నారాయణరెడ్డి,విజయలక్ష్మి,సత్యనారాయనమ్మ,సావిత్రి,శ్రీ దేవి పద్మలత,మంజులవాని,అంకాల్ యాదవ్,రాధాకృష్ణ,నటరాజ రఘునాథరెడ్డి,చంద్ర,ప్రభాకర్,తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేషనల్ పాఠశాలలో సరస్వతి పూజలు చేసిన

### కరస్పాండెంట్ రవికుమార్ దంపతులు

**కనేకల్, మేజర్ న్యూస్ :** కనేకల్లు మండల కేంద్రంలోని నేషనల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రాంగణం నందు ఆధ్యాత్మికత, విద్యా ఉత్సాహం, సాంస్కృతిక కాంతులతో శుక్రవారం కళకళలాడింది. సరస్వతి పూజ కార్యక్రమం, గ్రాడ్యుయేషన్ వేడుకలు మరియు పేరెంట్స్ సమావేశం పాఠశాల నిర్వాహకులు కరస్పాండెంట్ రవికుమార్, లక్ష్మి మరియు కౌసల్యల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం విద్యాదేవి సరస్వతికి ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యార్థులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. పూజ అనంతరం జరిగిన గ్రాడ్యుయేషన్ వేడుకలు సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు పట్టభద్రుల వేషధారణలో వేదికపై అడుగుపెట్టగా తల్లిదండ్రులు హర్షధ్వానాలతో అభినందించారు. విద్యార్థుల సృజనాత్మక ప్రతిభను ప్రతిబింబించే ప్రదర్శనలు సందర్శకులను ఆకట్టుకున్నాయి.




చిన్నారులు రూపొందించిన బొమ్మల పార్లమెంట్ ప్రజాస్వామ్య వ్యవస్థను చూపించగా, బాహుబలి సెట్టింగ్ కళాత్మక నైపుణ్యాన్ని ప్రతి ఫలించింది. కంప్యూటర్ నమూనాలు, సైన్స్ ప్రాజెక్టులు, చేతిపనుల కళాఖండాలు పిల్లల ఆలోచనా శక్తి మరియు సృజనాత్మకతకు నిదర్శనంగా నిలిచాయి. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభను మరింత రంజింపజేశాయి. సమూహ నృత్యాలు, దేశభక్తి గీతాలు, చిన్న నాటికలు ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నాయి. ముఖ్యంగా భద్రకాళి నృత్యం అత్యంత వైభవంగా ప్రదర్శించబడింది. అద్భుతమైన వేషధారణ, భావ వ్యక్తీకరణ, సంగీత సమన్వయం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు ఆహ్వానితులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి దిశగా పాఠశాల తీసుకుంటున్న చర్యలను ఈ వేడుక మరోసారి ప్రతిబింబించింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ మైనింగ్ మాఫియా బీభత్సం??

### రాప్తాడు గొందిరెడ్డిపల్లిలో రోజుకు 50 ట్రిప్పులు మట్టి తరలింపు, విజిలెన్స్, అధికారుల నిర్లక్ష్యంపై ఆరోపణలు!!

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా, రాప్తాడు మండలం, గొందిరెడ్డిపల్లి గ్రామం లో, అక్రమ మైనింగ్ మట్టి తవ్వకాలతో గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు. గవర్నమెంట్ హై స్కూల్ దాటి ఉన్న నల్లగుట్ట ప్రాంతంలో ఎటువంటి అనుమతులు లేకుండానే భారీ యంత్రాలతో మట్టిని తవ్వుతూ, రోజుకు దాదాపు 40 నుండి 50 ట్రిప్పులు తరలిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. పట్టా భూముల్లోనూ తవ్వకాలు గ్రామస్తుల సమాచారం ప్రకారం, ప్రభుత్వ భూములతో పాటు పట్టా భూములను సైతం వదలకుండా మట్టి తవ్వుతున్నారని, దీనిపై ప్రశ్నించిన వారిని బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “ఇది మా జీవనాధార భూమిఢ అడిగితే దౌర్జన్యం చేస్తున్నారు” అని బాధితులు చెబుతున్నారు. అనుమతులు లేవుఢ కానీ యంత్రాలు పనిచేస్తూనే! స్థానికులు చెబుతున్నదాని ప్రకారం, ఎటువంటి అధికారిక పర్మిషన్లు లేకుండానే తవ్వకాలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే మైన్స్ శాఖ డీడీ ఆదినారాయణ గారికి ఫిర్యాదు చేసినప్పటికీ, తూతూ మంత్రంగా పరిశీలించి వదిలేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం కూడా భారీ యంత్రాలు అక్కడే కొనసాగుతున్నాయని సమాచారం. అధికారులపై ఆరోపణల మబ్బులు మైనింగ్ డిపార్ట్మెంట్‌లో జరుగుతున్న అక్రమాలపై గత కొద్ది రోజులుగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా మైన్స్ డీడీ ఆదినారాయణ పై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో విజిలెన్స్ ఆధ్వర్యంలో లోతైన దర్యాప్తు జరుగుతోందని విశ్వసనీయ వర్గాల సమాచారం.



మైనింగ్‌లో అక్రమాల విధివిధానాలు ఎలా జరుగుతున్నాయి? ప్రత్యేక కథనం ప్రకారం అక్రమ మైనింగ్ సాధారణంగా ఇలా కొనసాగుతుంది: అనుమతుల్లేకుండా తవ్వకాలు రాత్రివేళల్లో యంత్రాల వినియోగం లారీలు, ట్రాక్టర్ల ద్వారా వేగంగా తరలింపు స్థానికులను బెదిరించి నోరు మూయించడం అధికారుల తనిఖీలకు ముందస్తు సమాచారం చేరవేయడం నకిలీ రవాణా చలాన్ల వినియోగం ఇలాంటి చర్యల వల్లః భూగర్భ జలాలు తగ్గిపోవడం వ్యవసాయ భూములు పాడవడం పర్యావరణ నష్టం ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయ నష్టం గ్రామస్తుల విజ్ఞప్తి జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని తక్షణమే అక్రమ మట్టి తవ్వకాలను ఆపాలని గ్రామస్తులు కోరుతున్నారు. మంచి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా కొందరు వ్యవహరిస్తున్నారని వారు అంటున్నారు.

# సాకే జయరాముడు ఆధ్వర్యంలో మండల ఇన్‌చార్జ్ జన్మదిన వేడుకలు

**రాప్తాడు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఎస్ జె ఆర్ కన్స్ట్రక్షన్ అధినేత సాకే జయరాముడు ఆధ్వర్యంలో తెదేపా మండల ఇన్చార్జ్ ధర్మవరం జన్మదిన వేడుకలను శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. తెదేపా కార్యకర్తలు నాయకుల ఆధ్వర్యంలో భారీ కేకును కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి , అనిల్ , శివ , వర్ధన్ తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కళ్యాణ మండపం ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ధర్మతేజ, టీడీపీ నాయకులు

**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కదిరిదేవరపల్లి గ్రామంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు స్వంత నిధులతో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం వద్ద నిర్మించిన కళ్యాణమండపం ప్రారంభోత్సవం మార్చి 1న విశిష్ట పూజలు మరియు మార్చి 2వ తేదీన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరగనున్న నేపథ్యంలో నేడు అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను స్థానిక మండల టీడీపీ నాయకులతో టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ధర్మతేజ మాట్లాడుతూ ప్రారంభోత్సవానికి విచ్చేసే భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలియజేశారు.



# విద్యుత్ మీటర్ల సమస్యలను పరిష్కరించండి

### - ఏఐటీయూసీ జిల్లా నాయకులు కిరణ్ కుమార్

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** విద్యుత్ మీటర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా పుట్టపర్తి డిఇ శివరామకు వీఆర్వోలో కలిసి వినతి పత్రాన్ని ఏ ఐ టి యు సి జిల్లా నాయకులు కిరణ్ కుమార్ సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి ఒకటో తారీకు, నాలుగవ తారీకు వరకు విద్యుత్ మీ దేస్ మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని, కానీ ప్రభుత్వములో చలనం లేదని వారు తెలిపారు. మీటర్స్ రీడర్స్ విధులకు హాజరు కాకపోతే జీతాల్లో కోత విధించడం సరి అయిన పద్ధతి కాదని తెలిపారు. స్పందించిన డీఈ మాట్లాడుతూ మీకు సరియైన న్యాయం చేస్తారని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తోపాటు ఉమ్మడి అనంతపురం జిల్లా కోశాధికారి దస్తగిరి, ధర్మవరం పట్టణం మీటర్ రీడర్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగదీష్, బాబావలి తదితరులు పాల్గొన్నారు.



# డిప్యూటీ ఎంపీడీవో ఛాంబర్ ప్రారంభం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో చాంబర్ ను శుక్రవారం ఎంపీపీ వరలక్ష్మి, ఎంపీడీవో పి దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు శు క్రవారం ప్రారంభించారు. కార్యాలయంలో ఇద్దరు ఎంపీడీవోలకు ప్రత్యేక ఛాంబర్ లు ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో... చాంబర్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# అనంతపురంలో మద్యం మత్తులో బీభత్సం!!

### మహిళపై దాడి,పోలీస్ జీప్ అద్దాలు ధ్వంసం!!

### నిందితుడికి 14 రోజుల రిమాండ్.

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** నగరంలో బుధవారం రాత్రి మద్యం మత్తులో ఓ యువకుడు సైకోలా ప్రవర్తిస్తూ బీభత్సం సృష్టించిన ఘటన కలకలం రేపింది. రాణినగర్ ప్రాంతానికి చెందిన బళ్లారి మౌలాలి బాబా అలియాస్ బాబా మౌలా మద్యం, మాదకద్రవ్యాల మత్తులో మహిళపై దాడి చేయడమే కాకుండా, ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులపై కూడా తిరగబడి పోలీస్ రక్షక్ వాహనం అద్దాలను ధ్వంసం చేశాడు.





## మహిళపై దాడి! భయాందోళనలో ప్రజలు

సమాచారం ప్రకారం, రాత్రి సుమారు 9 గంటల సమయంలో తన భార్యతో గొడవపడుతూ ఆమెపై దాడి చేస్తున్నట్లు స్థానికులు ఒన్‌టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. ఇదే సమయంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మరో మహిళను అడ్డగించి దాడికి యత్నించి, ఆమె వాహనం మీద నుంచి కిందపడేలా చేసినట్లు తెలుస్తోంది. బాధితురాలిని స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు.అటుగా వెళ్తున్న రామప్ప అనే వ్యక్తిపై కూడా దాడి చేసి అతని సెల్‌ఫోన్ లాక్కున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఘటనను ప్రత్యక్షంగా చూసిన ప్రజలు భయంతో చెదరిపోయారు. పోలీసులపై దాడి. రక్షక్ వాహనం అద్దం ధ్వంసం ఘటనాస్థలానికి చేరుకున్న రక్షక్ పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేయగా, అతను విధులకు ఆటంకం కలిగిస్తూ తిరగబడ్డాడు. సమీపంలోని వస్తువులు, రాళ్లు విసురుతూ హంగామా సృష్టించాడు. చివరికి రక్షక్ వాహనం అద్దాన్ని తలతో గుద్ది పగులగొట్టి అక్కడి నుంచి పారిపోయాడు.

## అరెస్ట్.14 రోజుల రిమాండ్!!

ఒన్‌టౌన్ పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. అనంతరం గౌరవ కోర్టులో హాజరుపరచగా మార్చి 12వ తేదీ వరకు 14 రోజుల రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో అతనిని జిల్లా జైలుకు తరలించారు.

## న్యూసెన్స్ సృష్టించే వారిపై కఠిన చర్యలు

ఒన్‌టౌన్ సి.ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నగరంలో పబ్లిక్ ప్రదేశాల్లో అల్లర్లు, మద్యం సేవించి హంగామా చేయడం, మహిళలువృద్ధులను వేధించడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు. అవసరమైతే బైండోవర్ కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపించడంతో పాటు వాహనాలను సీజ్ చేసే చర్యలు కూడా తీసుకుంటామని తెలిపారు. పాఠశాలలు, కాలేజీలు, మార్కెట్ ప్రాంతాలు మరియు ప్రధాన కూడళ్ల వద్ద ప్రత్యేక నిఘా కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి అనుచిత కార్యకలాపాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు. నగరంలో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా మద్యం, మాదకద్రవ్యాల నియంత్రణపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# పులివెందులలో జనసేన నేతలకు ఘన స్వాగతం...

### జనసేన ఉద్యమి సభ్యత్వ లక్ష్యాన్ని ఉద్యమ స్ఫూర్తితో చేరుకోవాలి.. జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టీసీ వరుణ్, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్

**అనంతపురం మేజర్ న్యూస్ :** కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంలో జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి కడప పార్లమెంట్ పరిశీలకులు, అనంతపురం జిల్లా అధ్యక్షులు అహుడ చైర్మన్ టి సి వరుణ్, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్, జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, కదిరి నియోజకవర్గం ఇన్చార్జి భైరవ ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పులివెందుల జనసేన నాయకులు వారికి ఘన స్వాగతం పలికారు. జనసేన పార్టీ అధిష్టానం పిలుపుమేరకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు ఆశయాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లి, జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉద్యమ రూపంలో నిర్వహించి లక్ష్యాన్ని చేరుకోవాలని జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టీసీ వరుణ్, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.

